

# ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుప వద్దు

-ఆరు నెలలుగా 12955 కేసులు నమోదు

-ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

2 లో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 13, జులై 2024 16 పేజీలు





# ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకుంటే కుదరదు

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

- పిడిఎస్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం.....అక్రమార్కులకు చెక్ పెడతాం
- సిఎంఆర్ విషయంలో ఉపేక్షించేది లేదు....చెల్లించని వారికి నోటీసులు
- సమయం దాటితే సీజ్ చేసిన మిల్లులను వేలం వేస్తాం
- సంక్షేమ పథకాలను అందించటంలో నిర్లక్ష్యాన్ని సహించేదిలేదు
- శానిటేషన్, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి



2 లో..

గరిడేపల్లి, జూలై 12 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల పనితీరుపై ప్రత్యేక దృష్టి పెడుతామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. గరిడేపల్లిలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం పెట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైన పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లు తెలిస్తే తనకు సమాచారం అందించాలన్నారు. అక్రమార్కులకు చెక్ పెడతామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకుంటే కుదరదని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠినచర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ప్రజలకు,బాధితులకు ప్రభుత్వ ఉద్యోగులు అండగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తు పెట్టుకుంటే దానిని సత్వర పరిష్కరించేందుకు అవసరమైన

# అడ్డగోలుగా అర్జీల తిరస్కరణ

-చేతిరాత పహణీలకు చాపచుట్టిన రెవెన్యూ శాఖ

-సమయం లేదని చేతులెత్తేస్తున్న అధికారులు

-ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న బాధితులు

-సమస్యల పరిష్కారంపై దృష్టి సారించని అధికారులు



2లో...

భువనగిరి, ప్రభాతవార్త :

యేండ్ల తరబడి పరిష్కారానికి నోచుకుని ధరణి గ్రీవెన్స్ సమస్యలను సాంకేతిక కారణాలను చూపుతూ అడ్డగోలుగా అర్జీలను తిరస్కరిస్తున్నారు. ఇదేమిటని పలువురు బాధితులు స్థానిక రెవెన్యూ అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేన నీళ్ళు నములుతున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని వ ం డ ల్లా ల్లో చోటుచేసుకున్నాయి. గత ప్రభుత్వం నాలుగేండ్ల క్రింద భూ సమస్యలను చెక్ పెట్టాలనే లక్ష్యంతో ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుడితే ప్రస్తుత ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ధరణి వ్యవస్థను రద్దు చేస్తామన్న హామీ నేటికి కార్యారూపం దాల్చడం లేదు. ఇదిలా ఉండగా భూ సమస్యల పరిస్కారానికి సంబంధిత రైతులు మీ సేవా కేంద్రాల ద్వారా తమ సమస్యలను మ్యాడుల్స్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చునని 33 ఆప్షన్‌లను ఇచ్చింది. ఈ మ్యాడుల్స్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది అన్నదాతలు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు చేసుకుని యేండ్ల తరబడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతూనే ఉన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికి స్థానిక రెవెన్యూ అధికార యంత్రాంగం



2 లో..

# ఆదాయం పెంచేందుకు.. అడుగులు

లక్ష్యే లక్ష్యం అమలుకు శ్రీకారం

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

ఆరు డిపోల నుండి బయలు దేరునున్న బస్సులు

ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఆదాయం పెంచుకునేందుకు వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టింది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీకి ఆదాయం రావడం లేదు. దీంతో ప్రధాన రహదారులపైనే బస్సులను నడుపుతూ ఆదాయం పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణాలు, నగరాలతోపాటు పలు మండల కేంద్రాలకు మాత్రమే ఆర్టీసీ బస్సులు నడుపుతున్న సంగతి తెలిసిందే. పల్లె వెలుగులు పల్లె సీమలకు ఎప్పుడో దూరమయ్యాయి. ఆదాయం రావడం లేదని ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడం నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

# అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఐసీడీఎస్ కేంద్రాలు

-నిర్వహకులకు తప్పని అవస్థలు

-చోద్యం చేస్తున్న అధికారులు



2 లో..

గుండాల, ప్రభాతవార్త :

అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఒక వైపు మహిళా శిశు సంక్షేమ శాఖకు ప్రాధాన్యత ఇస్తూ కాసుల వర్షం కురిపిస్తున్న యాదాద్రి జిల్లాలో ఐసీడీఎస్ కేంద్రాలు అనేక మండలాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లా పరిధిలో ఆలేరు, భువనగిరి, మోత్కూరు, రామన్నపేట మండల కేంద్రాల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. ఈ నాలుగు ప్రాజెక్టుల పర్యవేక్షణలో 901

# ఆదాయం పెంచేందుకు అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత మహిళలతో బస్సులన్నీ నిండిపోతున్నాయి. పల్లె వెలుగుతో పాటు ఎక్స్ప్రెస్ బస్సులో సైతం రద్దీగా ఉంటున్నాయి. ప్రభుత్వము మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యము ఆర్టీసీ బస్సుల్లో కల్పించడంతో రోజురోజుకు రద్దీ పెరుగుతుంది. ఇంతకుముందు ఎంత అత్యవసర పని ఉన్నప్పటికీ పట్టించుకోని మహిళలు ప్రస్తుతం మాత్రం ఉచిత ప్రయాణానికి అవకాశం కలగడంతో ఉపయోగించుకుంటున్నారు. దీంతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులు మహిళలతో నిండుతున్నాయి. ప్రయాణం ఇబ్బందిగానే మారింది. కొందరు మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకొని పరిస్థితి నెలకొంది. మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే లక్షే లక్ష్యం అనే పథకానికి తెలంగాణ ఆర్టీసీ శ్రీకరం చుట్టింది. ఇప్పటికే మరికొన్ని అంశాలకు తెరలేపింది. లక్షే లక్ష్యం పేరుతో పథకాన్ని సాధారణం కన్నా లక్ష రూపాయలు అదనపు ఆదాయము సాధించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే లక్షే లక్ష్యం ద్వారా ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ బస్సు డిపోల నుంచి తమిళనాడు రాష్ట్రంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం అయినా అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడిపేందుకు అధికారులు నిర్ణయించారు. ఆయా డిపోల నుంచి సూపర్ లగ్జరీ, ఎక్స్ప్రెస్ బస్సులో నడిపేందుకు ప్రణాళికను రూపొందించారు. ఈనెల 19న ఆయా డిపోల నుంచి కాణిపాకము, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని అనంతరం అరుణాచలానికి చేరుకుంటారు. దర్శనం చేసుకున్న అనంతరం తిరిగి 22న బస్సులు ఆయా డిపోలకు చేరుకుంటాయి. సూర్యాపేట, కోదాడ, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపోల నుండి బస్సులు ఈనెల 19న అరుణాచలానికి బయలుదేరనున్నాయి. సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను నడిపేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. నల్లగొండ ఆర్టీసీ డీపో నుండి బయలుదేరే సూపర్ లగ్జరీ బస్సుకు పెద్దలకు రూ.3వేలు, పిల్లలకు 2,200 చార్జీలు చెల్లించచాల్సి ఉంటుంది. సూర్యాపేట డిపో నుంచి బయలుదేరి సూపర్ లగ్జరీ బస్సు పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు 2,200 చెల్లించాలని, దేవరకొండ డిపో నుంచి బయలు దేరే సూపర్ లగ్జరీకి పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు 2,200 చెల్లించాల్సి ఉంటుంది. కోదాడ డిపోలో సూపర్ లగ్జరీకి పెద్దలకు రూ.3,500, పిల్లలకు రూ.2000 చెల్లించాలి. మిర్యాలగూడ డిపో సూపర్ లగ్జరీ బస్సుకు పెద్దలకు రూ.4వేలు, పిల్లలకు రూ.2,500 ఛార్జి చెల్లించాలి. యాదగిరిగుట్ట డిపో నుండి బయలుదేరే డీలక్స్ బస్సులకు పెద్దలకు రూ.3800, పిల్లలకు రూ.2300 చెల్లించాలి. యాదగిరిగుట్ట డిపో నుంచి బయలుదేరి ఎక్స్ప్రెస్ బస్సులకు పెద్దలకు రూ.3500, పిల్లలకు రూ.2000 ఛార్జీల కింద చెల్లించాల్సి ఉంటుంది. నార్కెట్పల్లి డిపో బస్సులకు మినహాయింపు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయి. ఆరు డిపోల నుండి ఈనెల 19న అరుణాచలానికి బస్సులు బయలుదేరుతాయి. అంతేకాకుండా పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతికి కూడా పలు డిపోల నుంచి బస్సులను నడుపుతున్నారు. కోదాడ డిపో నుంచి రెండు బస్సులు, మిర్యాలగూడ, దేవరకొండ డిపో నుంచి ఒక్కొక్క బస్సును నిత్యము తిరుపతికి సూపర్ లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. అంతేకాకుండా కోదాడ, మిర్యాలగూడ, దేవరకొండ డిపోలకు చెందిన సూపర్ లగ్జరీ బస్సులు ఆయా డిపోల నుంచి ముందుగా హైదరాబాద్ వెళ్లి అక్కడ నుండి సదరు డిపోల బస్టాండ్ల మీదుగా తిరుపతి వెళుతున్నాయి. అదేవిధంగా బీహెచ్ఈఎల్ డిపో నుంచి నిత్యము రెండు లహరి బస్సులు హన్మకొండ డిపో నుంచి ఒక సూపర్ లగ్జరీ బస్సు మిర్యాలగూడ మీదుగా తిరుపతికి వెళుతున్నాయి. ఆర్టీసీ అధికారులు ఆదాయాన్ని పెంచుకునేందుకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులో ఎక్కువ శాతం ఉంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో డీలక్స్, లగ్జరీ బస్సులను నడుపుతూ ఆదాయాన్ని పెంచుకునే విధంగా అధికారులు అడుగులు వేస్తున్నారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో ఎక్కువ దూరము ప్రయాణించే వారికి అప్ అండ్ డౌన్ రిజర్వేషన్ చేయించుకుంటే 10 శాతం రాయితీ ఇస్తున్నారు. పుణ్యక్షేత్రాలకు భక్తులను తీసుకెళ్లేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళలకు ప్రత్యేక బహుమతి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఆదాయము పెంపు లక్ష్యంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నూతన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఇప్పటికే పలు పథకాలను కొనసాగిస్తున్న ఆర్టీసీ మరిన్ని పథకాలలో ప్రయాణికులను ఆకర్షించేలా ఆర్టీసీకి ఆదాయం వచ్చేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత మహిళలు ఉచితంగా ప్రయాణిస్తుండడంతో రద్దీ పెరిగింది. పురుషులు బస్సుల్లో ప్రయాణించాలంటే రద్దీని చూసి ప్రైవేట్ వాహనాలను లేదా సొంత వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచుతుంది. బస్సుల సంఖ్యతో పాటు ట్రిప్పుల సంఖ్యను కూడా పెంచి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టింది.

# అడ్డగోలుగా అర్జీల తిరస్కరణ

(మొదటి పేజీ తరువాయి..)

క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి మ్యాడ్యువల్స్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న సమస్యలు వాస్తవమేనని నిర్ధారించుకున్న అధికారులు సర్వే నెంబర్లలో ఉండాల్సిన భూముల కంటే అదనంగా సెంట్ భూమి ఉన్న (ఆర్ఎస్ఆర్) ఉన్న తిరస్కరించాలనే నిబంధనలు ఉన్నందున తాము ధరఖాస్తులు తిరస్కరిస్తున్నామని కుండ బద్దలు కొడుతున్నారు. దశాబ్దాల కాలం కింద కొనుగోలు చేసిన భూములు, వారసత్వంగా వచ్చిన భూములు ధరణి పోర్టల్ ద్వారా రూపొందించిన రెవెన్యూ రికార్డులలో తమ భూములు గల్లంతు అయ్యాయని, తమ సమస్యలను పరిష్కరించాలని గత రెండేండ్లుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పరిష్కరించకపోవడమే కాకుండా ఏకంగా ఆర్ఎస్ఆర్ ఎక్కువ ఉందని అర్జీలను తిరస్కరించడంతో గుండాల మండలం పెద్దపడిశాలగ్రామానికి చెందిన బొడ్డు మల్లమ్మ, లింగయ్యలు పురుగుల మందు డబ్బా తీసుకుని వచ్చి తహసిల్దార్ కార్యాలయాల ముందు బైఠాయించి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. పరిస్థితిని గమనించి బాధిత రైతులకు నచ్చచెప్పి రైతులను ఆందోళన విరమించారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్‌ను సంప్రదించగా వాస్తవంగా ఆత్మహత్యానికి పాల్పడిన రైతులకు చెందాల్సిన భూమి ఉన్నప్పటికి ఆర్ఎస్ఆర్‌లో విస్తీర్ణం ఎక్కువ ఉన్నందున తిరస్కరించాల్సి వచ్చిందనిఅన్నారరు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 447 మంది లబ్దిదారులు భూ సమస్యలు పరిష్కరించాలని ధరఖాస్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు కొన్ని సమస్యలు పరిష్కరించినట్లు జిల్లా స్థాయి అధికారులు స్పష్టత ఇస్తున్నప్పటికి క్షేత్ర స్థాయిలో మాత్రం ధరణి పోర్టల్‌లోసమస్యలను పరిష్కరించినట్లు కనపడడం లేదని పలువురు రైతులు వాపోయారు. ఇదిలా ఉండగా ధరణి పోర్టల్‌లో పొరపాటున ఒక రైతుకు ఉండాల్సిన భూమిని అదనంగా నమోదు అవుతూ ఆర్ఎస్ఆర్ ఎక్కువ ఉందని గ్రీవెన్స్ ధరఖాస్తులను తిరస్కరించే అధికారులే దర్జాగా పట్టాల మార్పిడి చేసిన సంఘటనలు సైతం గుండాల మండలంలో లేకపోలేదు. గత 11 యేండ్లుగా చేతిరాత పహానీలు లేకపోవడంతో 2013,



2024 పహానీ రికార్డులను ప్రమాణికంగా తీసుకుని ధరణి గ్రీవెన్స్ రికార్డులను అడ్డగోలుగా తిరస్కరిస్తున్నారే తప్ప ఈ 11 సంవత్సరాల మధ్యకాలంలో భూములు కొనుగోలు చేసి పట్టాల మార్పిడి చేసుకున్న అమాట్‌మెంట్ రికార్డులను ఎందుకు ప్రమాణికంగా తీసుకోవడం లేదంటూ కొంతమంది రైతులు స్థానిక రెవెన్యూ అధికారులను నిలదిస్తే సరైన సమాధానం చెప్పకుండానే దాట వేసే ధోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ప్రతి రోజు 100 ధరఖాస్తుల చొప్పున పరిష్కరించాలని జిల్లా స్థాయి నుంచి ఒత్తిడిలు వస్తున్నందున గత్యంతరం లేకనే పూర్తి స్థాయిలో రికార్డుల పరిశీలన చేయలేనప్పటికి ఆర్ఎస్ఆర్ క్లీయర్‌గా ఉన్న ఫైల్‌లను మాత్రమే ఆమోదించి అందాల్సిందిగాపరిస్థితి తమ ముందు ఉందని పేరు వెల్లడిచాల్సిందిన జిల్లా పరిధిలోని ఒక తహసిల్దార్ ప్రభాతవార్తకు ముందు వాపోయారు. జిల్లా పరిధిలోని అనేక తహసిల్దార్ కార్యాలయాలో రికార్డులను వాస్తవంగా పరిశీలించకుండా అడ్డగోలుగా అర్జీలను తిరస్కస్తున్నారని అనేకమంది బాధితులు నెత్తినుయ్యి బ్ధాఇఉకుంటున్నాటరు. ఇప్పటికైనా సంబంఇత అధకిరాఉలు స్పందించిన క్షేత్రస్థాయిలోని రికార్డులను పరిశీలచన చేసిన ధరని పోర్టల్ రికార్డులో పొరపాటున నమోదైన విస్తీర్ణాన్ని తొలగించే అధికారాలను తహసిల్దార్‌లకు అప్పగిస్తే తప్ప ఇప్పట్లో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కారం అప్యే మార్గం కనుచూపు మే కనిపించని వాతావరణం కనిపిస్తుంది.

# ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకుంటే కుదరదు

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లు సిఎంఆర్ బియ్యం విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. మిల్లర్లకు ప్రభుత్వం సిఎంఆర్ బియ్యం అందించేందుకు కొంత గడువు పెంచిందని, అయితే ఇంతకు ముందు కేసులు అయ్యి, సీజ్ అయిన మిల్లులు మరో 15రోజులలో చెల్లించకుంటే వాటిని వేలం వేయనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సంబంధిత మిల్లుల యాజమానులకు నోటీసులను కూడా అందచేసినట్లు తెలిపారు. ఇచ్చిన సమయం దాటితే సీజ్ అయిన మిల్లులు వేలం తప్పదన్నారు. ప్రభుత్వం అర్హులకు అందించే సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైనప్పటికి అందని పక్షంలో ఎక్కడ లోపం జరిగిందో గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే ఎంపిడివో కార్యాలయానికి వచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో పిర్యాదు చేయాలని ఎక్కడ పొరపాటు జరిగిందో దానిని వెంటనే సరిచేస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శానిటేషన్, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదని తెలిపారు. రైతు భరోసా విషయంలో గతంలో అక్రమంగా లబ్ధిపొందిన వారి నుంచి రికవరీ చట్టం ప్రకారం వసూలు చేయనున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆవిషయంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు జారిచేయలేదని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు అందని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత సర్పంచులు పదవికాలం ముగిసేనాటికి జీరో బాలెన్సును చూపించారని సిబ్బందికి సరైన సమయంలో వేతనాలు చెల్లించకపోవడానికి ఇది కూడా ఒక కారణమన్నారు. సర్పంచుల పదవికాలంలోని అన్ని విషయాలను పరిశీలిస్తామని తెలిపారు.

# అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఐసీడీఎస్ కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా సుమారుగా 36084 మంది పిల్లలకు, 9416 మంది గర్భవతులు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్య పొందుతున్న 12,821 మంది విద్యార్థులకు ఆరోగ్య లక్ష్యం పథకం కింద పౌష్టికాహారం సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా కొనసాగుతున్న ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 4 ప్రాజెక్టుల పరిధిలో కొనసాగుతున్న 901 ఐసీడీఎస్ కేంద్రాల్లో కేవలం 234 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు కలవు. మిగిలిన కేంద్రాల్లో 244 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మరో 423 కేంద్రాలు ఉచిత భవనాల్లో ఐసీడీఎస్ కేంద్ర నిర్వహకులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం పోషణ అభియాన్, ఆరోగ్య లక్ష్మి వంటి పథకాలను సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకంలో ప్రతిష్టాత్మకంగా గర్భిణీలకు బాలింతలకు 7 నెలల నుంచి 3 సంవత్సరాలలోపు పిల్లలకు, 3 -6 సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐసీడీఎస్ కేంద్రాల నిర్వహణకు సొంత భవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహిస్తుండడంతో అటు విద్యార్థులు, ఇటు బాలింతలు, గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇరుకు గదుల నడుమ అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఐసీడీఎస్ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిచేందుకు ఏ మేరకు నిధులు మంజూరు చేయిస్తారో వేచి చూడాల్సిందే.

# ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుప వద్దు

ప్రభాతవార్త, సూర్యాపేట:

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రణాళికతో పని చేస్తున్నానని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అజాగ్రత్తతో ఎక్కడపడితే అక్కడ రోడ్డు వెంట పార్కింగ్ చేసిన వాహనాలు కారణమైనాయి అన్నారు. రహదారులు వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు తప్పదని హెచ్చరించారు. రోడ్డు వెంట అందికారిక పార్కింగ్ చేసిన వాహనాలపై గడిచిన 6 నెలల్లో జిల్లాలో 12955 కేసులు నమోదు చేశామని తెలిపారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, రోడ్లపై అజాగ్రత్తగా వాహనాలు నడపవద్దు అని కోరారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా పని చేసి రోడ్డు నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ఎన్ఫోర్స్మెంట్ చేయాలని ఆదేశించారు.

# యువతి అత్మహత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్: రిమాండ్

-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జనవరి 12 ప్రభాతవార్త*

ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేసి యువతి అత్మహత్యకు కారకులైన ఇద్దరు నిందితులను శుక్రవారం మాడ్గులపల్లి పోలీసులుఅరెస్ట్ చేశారు. మిర్యాలయగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు శుక్రవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలోని విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ చింతలగూడెంకు చెందిన కొత్త కళ్యాణి(18)ని అదే గ్రామానికి చెందిన అరూరి శివ, కొమ్మునబోయిన మధులు కొంతకాలంగా ప్రేమ పేరుతోవేధిస్తున్నారు. ఈనెల 6న మధు, శివలు కళ్యాణికి ఫోన్ చేసి తమ ఫోటోలను వాట్సాప్ సోషీస్‌మీడియాలో స్టేటస్‌లుగా పోస్ట్ చేస్తామనిబెదిరించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కళ్యాణి ఇంట్లో ఎవరులేని సమయంలో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయిందిగమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ ఏరియా అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి ఈనెల 9న కళ్యాణిమృతి చెందింది. తల్లిదండ్రులు కొత్త రామలింగయ్య-రజిత వ్యవసాయ పనులు చేస్తుండగా కళ్యాణి ఇటీవలే నల్లగొండలో ప్రైవేట్ ఉద్యోగంచేస్తోంది. ఈ మేరకు ఈ ఇద్దరి యువకులపై బిఎన్ఎస్ సెక్షన్ 108 కింద కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ సమవేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, ఎస్‌ఐ శోభన్‌బాబులున్నారు.



## అంకిత బావంతో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాలను వీడడం బాధాకరం

*అనంతగిరి ప్రభాతవార్త:*



అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాలను వీడడం బాధాకరం అని మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర రావెజ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలం వాయిల సింగారం ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పని చేసి పదోన్నతులు, బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయులు శ్రీరామ్ వెంకట్, నర్రా గోవింద రెడ్డి, జయమ్మ, కరుణా, ఆంజనేయులులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భావ సింగ్ ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం ఏరాపుటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంపటి వెంకటేశ్వరరావు, హై స్కూల్ హెచ్ఎం శేఖర్, చుందూరు ప్రసాద రావు, రఘు, కొల్లు సుబ్బారావు, దాములూరి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు భావా సింగ్, ఉపాధ్యాయులు జగదీష్, శేఖర్, ఖాసీం, నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపదవనాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బర్కత్ గూడెం కృష్ణానగర్ గ్రామంలోని సంపద వనాలను మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈఓ శిరీష, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వన పరిరక్షణలో బాధ తీసుకోవాలన్నారు. వనమహోత్స వంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు జి.వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అందజేసి రైతులను ఆదుకోవాలి

*అనంతగిరి ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా త్వరగా అందజేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ సహాయ కార్యదర్శి దారావత్ రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తారువ్వ కాంగ్రెస్ రైతులకు ద్రోహం చేసిందని, అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు అన్ని రకాల ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వారిని మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రైతు గోస తగలకుండా త్వరితగతిన రైతు భరోసాను అందజేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## రేషన్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

*కోదాడ ప్రభాతవార్త:*



కోదాడ ప్రాంతం నుండి ఆంధ్రాకు పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తుండడం, పలు ప్రాంతాలలో కోదాడకు చెందిన బియ్యం పట్టుబడడంతో ఆర్డీవో సూర్యనారాయణ శుక్రవారం పట్టణంలోని పలు రేషన్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దుకాణాలలోని నిల్వను నిల్వ రిజిస్టర్‌లను పరిశీలించి డీలర్ల నుండి సమాచారాన్ని సేకరించారు. డీలర్లు వినియోగ దారుల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన బియ్యం అక్రమ దందాకు పాల్పడిన దళారులను విక్రయించిన డీలర్‌షిప్ రద్దు చేయడంతో పాటు చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట నాయబ్ తహసిల్దార్ అనిల్ డిటి రామిరెడ్డిలు పాల్గొన్నారు.

## రేషన్ షాపును తనిఖీ చేసిన తహసిల్దార్

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామంలో రేషన్ షాపును తహసిల్దార్ ఆంజనేయులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టిస్తే చర్యలు తప్పవు అన్నారు. అనంతరం రికార్డ్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, డీలర్ తామస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్యాయత్నం

..చికిత్స పొందుతూ మృతి





**చందంపేట,12జులై,ప్రభాతవార్త:** అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన సపావట్ రమేష్(27) తనకున్న ఎకరం భూమితోపాటు మరో 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేశాడు.వర్షం సకాలంలో అనుకూలించకపోవడంతో పంట కాపాడుకునే ప్రయత్నంలో ఇటీవల తన వ్యవసాయ పొలంలో దాదాపు 6బోర్లు వేశాడు.పంట సాగు కోసం చేసిన అప్పుతోపాటు బోర్ వేసిన అప్పు తోడు అయ్యింది.అప్పు తీర్చే మార్గం లేక తన వ్యవసాయ పొలంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకున్నాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హైద్రాబాద్ ఓవైసి హాస్పిటల్‌కు తీసుకెళ్లగా,చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రేషన్ డీలర్‌పై 6ఎ కేసు నమోదు

*పెద్దఅడిశర్లపల్లి,జూలై12,(ప్రభాతవార్త:*



ప్రతినెల పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని డీలర్ పేదల కడుపు కొడుతూ ప్రతినెల వచ్చిన కోటా నుంచి బియ్యాన్ని ఇవ్వకుండా నిలువ ఉంచుకున్న విషయం తెలుసుకున్న సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు భీమనపల్లి గ్రామంలో రేషన్ షాపులో తనిఖీలు చేసిన సంఘటన శుక్రవారం నాడు మండలంలోని చోటుచేసుకుంది.భీమనపల్లి డీలర్ విమలమ్మ షాపులో 7 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉండడంతో ఆమెపై 6ఎ కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేసినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారి ఎండి గౌస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌర సరఫరాల విషయంలో డీలర్లు బియ్యాన్ని పక్క దారి పట్టిస్తే సంబందించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఆయన వెంట డీటీ సీఎస్ అబీబ్ ఉన్నారు

## పీడీఎస్ బియ్యం అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

*మద్దిరాల, జూలై 12 (ప్రభాతవార్త:*



అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఎస్‌ఐ మధునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ముకుందా పురం జి.కొత్తపల్లి, మామిళ్లమాదవ గుండా పోతున్న పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తం లించిన పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసిన రహదారులు చిందం చేసే ట్రాక్టర్ దమ్ము చక్రాలను తిప్పిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కోదాడ వార్త



# పోషణ లోపం నివారించేందుకు చర్యలు

**నడిగూడెం,జూలై12, ప్రభాతవార్త ::**

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ లోపాన్ని గుర్తించి నివారించేందుకు ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నారు. అంగన్‌వాడీల ద్వారా గ్రోత్‌మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నెల 15వ తేదీతో ఈ మేళా ముగియనుంది. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల ద్వారా గ్రోత్‌మేళాకు శ్రీకారం చుట్టారు. ఆరేండ్లలోపు చిన్నారుల్లో పోషణ లోపాన్ని నివారించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గత నెల 25 నుంచి గ్రోత్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 475 గ్రామపంచాయతీలు, ఐదుమున్సిపాలిటీల పరిధిలో కార్యక్రమం జరుగుతుంది. వైద్య, డీఆర్‌డీఏ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. గ్రామాలు, పట్టణాల్లో వార్డుల పరిధిలో ప్రతి రోజు గ్రోత్ మేళా నిర్వహిస్తున్నారు. తల్లులను, పిల్లలను ఒక చోట చేర్చి పిల్లల ఎత్తు, బరువు, కొలతలను నమోదు చేస్తున్నారు. వారు శాస్త్రీయంగా వయస్సుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు ఉన్నారా .. చూస్తున్నారు. అనంతరం పిల్లల పోషకాహార స్థాయిలను తల్లులకు తెలియజేస్తున్నారు. పోషకాహార లోపంతో బాధపడే పిల్లలను గుర్తిస్తున్నారు. ఆ తరువాత పౌష్టికాహారం అందించాలని తల్లులకు తెలియజేస్తున్నారు. సూచనలు, సలహాలు ఇస్తున్నారు. జిల్లాలో 1,209 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. తీవ్ర పోషణ లోపంతో బాధపడే వారిని గుర్తిస్తున్నారు. పోషణ, ట్రాకర్, ఎం.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో నమోదు చేస్తున్నారు. అతి తీవ్ర పోషణలోపం కలిగిన వారిని జిల్లా కేంద్రంలోని న్యూట్రిషన్, రిహ్యాబిలిటేషన్ సెంటర్‌కు తరలిస్తున్నారు. నిధుల సహకారంతో పోషణ లోపాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 15 వరకు గ్రోత్‌మేళాను నిర్వహించి పిల్లల్లో ఎదుగుదలకు కృషి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## రెగ్యులర్ అధికారుల నియామకం ఎప్పుడో ..?

**నడిగూడెం,జూలై12, ప్రభాతవార్త :**

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోలుగా ఇంచార్జ్ అధికారులు విధులను నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో ఇంచార్జ్‌లతోనే పరిపాలన కొనసాగిస్తున్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్‌కు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. నడిగూడెం పంచాయతీ కార్యదర్శికి ఎంపీవోగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఉపాధి పథక ఏపీవోగా అనంతగిరి మండలం ఏపీవోకు అదనపు బాధ్యతలు కేటాయించారు. దీంతో అభివృద్ధి పనులు వేగవంతంగా ముందుకు సాగాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ఎంపీవోగా ఇంచార్జ్ అధికారి మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలంటే ఇబ్బందిగా మారింది. నడిగూడెంలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే ఇబ్బందిగా మారిన తరుణంలో ఎంపీవోగా అదనపు బాధ్యతలు ఇవ్వడం మరింత భారమైంది. మండల పరిషత్ సూపరింటెండెంట్ తన విధులను నిర్వహించడానికే సమయం సరిపోవడం లేదు. ఎంపీడీవోగా మండల వ్యాప్తంగా పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించాలంటే సమస్యగా మారింది. ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో పక్క మండలం ఏపీవోకు అదనపు బాధ్యతలు ఇవ్వడం పూర్తి స్థాయి పనులపై దృష్టి పెట్టే అవకాశం లేకుండా పోతుంది. రెగ్యులర్ అధికారులను నియమించాలని పలువురు నాయకులు కోరుతున్నారు.

## కోర్టు భవన నిర్మాణ పనులను ప్రారంభించిన న్యాయమూర్తులు

**కోదాడ ప్రభాతవార్త:**

కోదాడలో నూతనంగా నిర్మించే కోర్టు భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలని కోదాడ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్.శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో రూ.25కోట్ల వ్యయంతో 4 అంతస్తుల్లో నిర్మిస్తున్న 4 కోర్టు భవన సముదాయముల నిర్మాణ పనులకు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ జడ్జి సత్యనారాయణలతో కలిసి శంకుస్థాపన మాట్లాడారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. కోర్టు నిర్మాణంతో కక్షిదారులు, న్యాయవాదులకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయన్నారు. గత కొన్నేళ్లుగా కక్షిదారులు న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరుతాయన్నారు. భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల న్యాయవాదులు, కక్షీదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎలకా సుధాకర్ రెడ్డి, దేవ బత్తిని నాగార్జున రావు, కేవీఎన్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య, మేకల వెంకట్రావు, బొబ్బ కోటిరెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, శరత్ బాబు, రాజారాం, శ్రీదేవి బార్ అసోసియేషన్ సభ్యులు సరికొండ హనుమంత రాజు, కోదూరు వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, సామా నవీన్ కుమార్, షేక్ నాగుల్ పాషా, ధనలక్ష్మి తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డిఎల్‌పిఓ

**మునగాల ప్రభాతవార్త:**



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎల్‌పిఓ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందన వైద్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది పనుల నిర్వహణలో సమన్వయంతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. ఈ కర్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిఓ భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అబ్బగాని సతీష్, డాక్టర్ వైష్ణవి, సుదర్శనం, శారద, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, ఏఎన్ఎం సుచరిత, ఆశలు మయూరి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాడ్వాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేపాల డాక్టర్ శ్రీశైలం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం, ఆదివారం తాడువాయి గ్రామంలో రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సీజన్ వ్యాధులతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండటం పట్ల వీటిపై ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీజన్ వ్యాధుల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో డ్రైనేజీ లోపంతో ఈ సీజనల్ వ్యాధులు సంభవిస్తున్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి సర్వే కూడా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

**నడిగూడెం,జూలై12, ప్రభాతవార్త ::**

వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఫారెస్టు అధికారి సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీకార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు కురుస్తూ కొత్త నీరు చేరడంతో ప్రజలు జ్వరం డెంగ్యూ, అతిసారా, తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారులపై నీరు నిల్వ ఉండకుండా దోమలు చేరకుండా చూడాలన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లి దుర్గంధం వెదజల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పలు గ్రామాల్లో ప్రజలు జ్వరాల భారిన పడుతున్న నేపథ్యంలో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు అందించాలన్నారు. సరిపడా మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి పనులపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, ఎంపీవో దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం

**కోదాడ ప్రభాతవార్త:**

వేడుకల పేరిట డబ్బును వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను పేదలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల అనాధ ఆశ్రమంలో అమెరికాలో ఉంటున్న ఆమె కూతురు సామినేని రవళి జన్మదినోత్సవం సందర్భంగా అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనాథ పిల్లలకు చేయూత నిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. తన కూతురి జన్మదినోత్సవం రోజు అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో సంతోష కరంగా ఉందన్నారు. శనగల రాధాకృష్ణ ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శనగల జగన్, నరసయ్య, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుని ఘన సన్మానం

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొక్కిరేణి ప్రాథమిక పాఠశాల నుంచి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో కూచిపూడికి వెళ్లిన ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణలతో పాటు పాఠశాలకు బదిలీపై వచ్చిన వెంకట్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనలక్ష్మి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలు రాజకీయ పార్టీ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ రవి, నిడిగొండ శంబయ్య, రావులపెంట వెంకన్న, ఇంటూరు హుస్సేన్, పాలపాటి రమేషన, వటెప్పు చిన్న సైదులు, రేఖ లింగయ్య, నందిగామ సైదులు తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలి

*నల్లగొండ అర్బన్, జూలై 12, ప్రభాతవార్త :*
యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇండియన్‌యూత్ కాంగ్రెస్ ఇప్పటిరకు ఉన్న అన్ని కమిటీలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎన్నికలలో పోటీ చేయవచ్చని వివరించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వారు పోటీ చేయడానికి అర్హులని వెల్లడించారు. ఓపెన్ సిస్టం ద్వారా ఎన్నిక నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఈ నెల 20 వరకు నామినేషన్, 22 నుంచి 26 వరకు స్క్రూటీని, 28న అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు సభ్యత్వ నమోదు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకునిగా ఎదగడానికి యూత్ కాంగ్రెస్ మొదటి మెట్టని అన్నారు. ఎన్నికలలో పోటీ తత్వం పెరగాలని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదులో నల్లగొండ జిల్లాను మొదటి స్థానంలో నిలపడంతో పాటు పార్టీని బలోపేతం చేయాలని యూత్‌కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్, నల్లగొండ అసెంబ్లీ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, జనరల్ సెక్రెటరీలు పుట్ట రాకేష్, మంచికంత సిద్ధార్థ, నల్గొండ టౌన్ అధ్యక్షులు గాలి నాగరాజు, ఉపాధ్యక్షులు నందిని, నల్గొండ మండల అధ్యక్షుడు కొప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల అధ్యక్షుడు కనుసుకుంట్ల రాజిరెడ్డి, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు అజార్, ప్రవీణ్, మామిడి కార్తీక్, పాదం అనిల్, వంశీ, పవన్ యాదవ్, నల్ల నరేష్, మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, హరిప్రసాద్, అజారుద్దీన్ పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

*గుండాల ప్రభాతవార్త:*



రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న నాగరి గిరి ప్రితంను శుక్రవారం మాజీ డిసిసిబి డైరెక్టర్ దుంపల శ్రీనివాసుల సారధ్యంలో ఘనంగా సన్మానించారు. ఆలేరు నియోజకవర్గంలోని దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేయాలని శ్రీనివాస్ కోనియాడారు.

## రెయిన్‌బో వన మహోత్సవం


*కొండమల్లేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి పట్టణంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమం పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం ద్వారా అవి చెట్లుగా మారి పర్యావరణానికి ఇచ్చే ప్రయోజనాలను, చెట్లను నరకడం వలన కలిగే నష్టాలను విద్యార్థులు నాటిక, నృత్య రూపంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ ఎం.ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, నాగ మణి, మాధవి, శోభారాణి, సరస్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*చిట్యాల, జూలై 12, ప్రభాతవార్త:*




సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది వివరాలు అడిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిష్టర్స్ తనిఖీ చేశారు. రబీస్ వ్యాక్సిన్, చిన్న పిల్లల వ్యాక్సిన్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఉన్న ప్రజలు అడ్మిట్ అయిన పెషంట్లతో మాట్లాడారు. అందుతున్న వైద్య సదుపాయాల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. చిట్యాల మున్సిపల్ కమీషనర్ వీరేందర్, వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ అజార్ అహ్మద్, డాక్టర్ సత్య నరేష్, శ్రీనివాస్ చక్రవర్తి, సూపర్వైజర్ నర్సమ్మ మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల ప్రధానోపాధ్యాయుని వెంటనే తొలగించాలి: ఎబీవీపీ

*కొండమల్లేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:*
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ వ్యవస్థీకరణ చేస్తున్నారు. ప్రభుత్వ బడులల్లో టీసీ తీసుకునేటప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వనవసరం లేదు కానీ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో రూ.200లు, స్టాంప్‌కి రూ.40చొప్పున విద్యార్థుల దగ్గర అక్రమంగా తీసుకుంటున్నారు. మొత ్తం పాఠశాలలో 230మంది 10వ తరగతి పూర్తి చేశారు. ఇప్పటికే చాలా మంది దగ్గర తీసుకున్నారు. ఇంతకు ముందు దేవరకొండ, డిండి మండల కేంద్రంలో తీసుకున్నామని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోక విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారు. దీనిపై డీఈవో స్పందించి వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పత్తి పంటను పరిశీలించిన కంపసాగర్ శాస్త్రవేత్తలు

*పెద్దవూర, జూలై 12 ప్రభాతవార్త:*



కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్ శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి పెద్దవూర మండలం, అనుముల మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటను శుక్రవారం పరిశీలించారు. వర్షభావ పరిస్థితులు, పొడి వాతావరణం వలన పత్తిలో రసం పీల్చు పురుగుల ఉధృతి అధికమవుతుందని, లక్షణాలను గమనించినప్పుడు నీటి సౌకర్యం గల రైతులు తడి పెట్టుకొని ఎకరాకు 40 గ్రాములు, ఎసిటమిప్రిడ్‌ను పిచికారి చేయాలని సూచించారు. నెల వయస్సు పత్తి పంటకు ఎరువులు వేయని రైతులు ఎకరాకు 25కిలోల యూరియా, 10కిలోల పోటాష్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొపేషనల్స్ చక్రవర్తి, కిరణ్ రైతులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక జాతీయ మహా సభలను జయప్రదం చేయండి

–జిల్లా కన్వీనర్

**భువనగిరి రూరల్ ప్రభాతవార్త:** జన విజ్ఞాన వేదిక ఐదవ జాతీయ మహాసభలను, ఈనెల 14న బెంగుళూరులోని బసవపురలో గల ఆర్కే కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతీ, యువకులు జన విజ్ఞాన వేదిక సంస్థలో సభ్యులుగా చేరి, మూడ నమ్మకాలను, మూడ విశ్వాసాలను విడనాడి సైన్స్ పురోభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అప్పులు తీర్చలేక ఉరి వేసుకొని వ్యక్తి మృతి

*వలిగొండ ప్రభాతవార్త:*
అప్పులు తీర్చలేక ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని టెకుల సోమారం గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. చెగూరి శ్రీనివాస్(45) కుటుంబ సమస్యల నిమిత్తం రూ.5లక్షల అప్పు చేసాడు. ఆ అప్పు తీర్చలేక మనస్తాపానికి గురియై ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని భార్య చెగూరి అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ లాల్ తెలిపారు.

## గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన జయరాములు


*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



గుండ్లపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గంధమల్ల బాలయ్య గౌడ్ ఇటీవల గీత వృత్తిలో ప్రమాదానికి గురవ్వడంతో శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపిల గౌడ సంఘం అధ్యక్షులు గంధమల్ల ఉపేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్లప్లి హరిబాబు గౌడ్, కార్యదర్శి సుధగాని వెంకటేష్ గౌడ్, పెద్దగౌడు దూశెట్టి హరిశంకర్ గౌడ్, గుండ్లపల్లి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలో శుక్రవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వరిమడ్ల సత్తయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష, సున్నం బట్టి రాజు, పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, కోయ బాలరాజు, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## బేకరీలలో పరిశుభ్రతను పాటించాలి : మున్సిపాలిటీ కమీషనర్

*హాలియా, ప్రభాతవార్త, జులై 12:*



పరిశుభ్రతను పాటించాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ ఎమ్‌డీ మున్వర్ అలీ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని పలు బేకరీలను అయన సందర్శించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బేకరీ షాపులలో పరిశుభ్రత పాటించకుండా తాగేటి, తినేటి పదార్థాల యొక్క గడువుతేదీ ముగిసిపోయిన వాటిని విక్రయించిన బేకరీ షాపు వాళ్లకు జరిమాన విధిస్తూ షాపులను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని అహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, బిల్ కలెక్టర్లు ఉమర్, శ్రీ శైలం గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్‌పై బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం


*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం దూది వెంకటాపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు బదిలీ ఉపాధ్యాకులకు శాలువా, మెమొంటో, పూల మాలలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. వారి సేవలను కొని యాడారు. ఆకుల వేణుగోపాల్, బోడ విశ్వరూపం, జితేందర్, రేటా కుమారలు ఈ సందర్భంగా సత్కారం పొంది మాట్లాడారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాకులకు స్వాగతం పలికి సత్కరించారు. నరసింహ చారి, రవీందర్, వెంకటేశం, శ్రీనివాస్, ఏలేందర్ రెడ్డి, కనకయ్య, మధు, రాజేశ్వరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వీడ్కోలు

*తిరుమలగిరి,జూలై12,ప్రభాతవార్త :*



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాటిపాములలో సుదీర్ఘంగా పనిచేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, బీ.సౌమ్యభాయ్, బీ.కోదండరామిరెడ్డి, జీ.మీరులను శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే.సత్తయ్య, తిరుమలగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎర్ర శోభ, ఎర్ర సుధాకర్, ఎర్ర శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రాచర్ల శ్రీనివాస్, చర్లపల్లి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్ఐని సన్మానించిన సీఐ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట ఎస్ఐగా చక్కటి విధులు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీ కాగా శుక్రవారం యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్, ఏఎస్ఐ ప్రకాష్, ఇతర పోలీసు బృందం పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

*తిరుమలగిరి,జూలై12,ప్రభాతవార్త :*



తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు మందుల సామ్యేలు జన్మదిన వేడుకలను తిరుమలగిరి మండలంలో శనివారం జరుగునని, ఈ వేడుకల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త హాజరై జననేత జన్మదిన వేడుకలను విజయవంతం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యేకు భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలకాలని, వారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో యువకులందరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు, యువజన, అనుబంధ సంఘాలు, ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపాలని కోరారు.

## కాషవాడలో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలి -సీపీయం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరులోని కాషవాడలో రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లెపల్లెకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా మోత్కూరులోని కాషవాడలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాషవాడ, డాబాంగ్లా ఏరియాలో ఐదు వందల కుటుంబాలు నివసిస్తున్నారని, వీరంతా నిరుపేదలు కావడంతో రోజంతా పని మానుకుని వెళ్ళి రెండు కిలోమీటర్ల దూరం నడిచివెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. అదేవిధంగా రేషన్‌కార్డుల్లో చాలా మంది పిల్లల పేర్లు లేవని, ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రేషన్‌కార్డులు కొత్తవి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులురాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, గుండు లక్ష్మీ, ఎండీ గోరిమియా, లాల్బ్, మదార్, ఇమామ్, మొలాబీ, సత్తిబీ, దానేశాయాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా ఇంట్లోనే మృతదేహం

### -దుర్వాసన రావడంతో గుర్తించిన ఇరుగుపొరుగు వారు


*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చౌళ్ల రామారంలో ఓ వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. ఇరుగుపొరుగు వారు తెలిపిన వివరాల ప్రకారం దొత్తోజు నరసింహాచారి (45) వడ్రంగి పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. అతని కుటుంబసభ్యులు నాలుగు రోజుల క్రితం భార్య, ఇద్దరు పిల్లలు హైద్రాబాద్‌కువెళ్ళారు. ఇంటి లోపల గడియ పెట్టుకుని ఒంటరిగా పడుకున్న నరసింహాచారి బయటకు రావడాన్ని ఎవ్వరూ గమనించలేదు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన ఇరుగు, పొరుగు ఇంటికి కిటికిలో నుంచి చూడగా నరసింహాచారి మృతిచెంది మృతదేహం కుళ్ళిపోయి ఉంది .. వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని తలుపులు పగలగొట్టి మృతదేహాన్ని పరిశీలించారు. అనారోగ్యంతో మృతి చెందాడని భావిస్తూ నరసింహాచారి మృతిపైన ఎటువంటి అనుమానాలు లేవని అంతక్రియలు నిర్వహించారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

*మోత్కూరు, ప్రభాతవార్త :*



ఎస్సీ కార్పొరేన్ చైర్మన్ నాగంగారి ప్రీతంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గుర్రం కవితలక్ష్మీనరసింహారెడ్డి, మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండుగోను రామచంద్రగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డా.జీ.లక్ష్మీనరసింహారెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులతో వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

*మోత్కూరు, ప్రభాతవార్త :*



ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో పటిమట్ల ఉన్నత పాఠశాల నుంచి వెళ్ళిన ఉపాధ్యాయులకు శుక్రవారం గనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు మిర్యాల దామోదర్ మాట్లాడుతూ .. ఎంతోకాలంగా ఈ పాఠశాలలో పనిచేసి విద్యార్థుల అబిమానాన్ని చూరగొన్న ఉపాధ్యా యుల, విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులు బాగా చదువు కుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదోన్నతిపై వెళ్లిన మన్నే అగ్గిరాములు, టీ.ఉప్పలయ్య, ఏ.రామానుజమ్మ, బదిలీపై వెళ్ళిన సీ.హెచ్.స్వప్న, కే.నాగలక్ష్మి, బీ.వీరాచారి, పీ.కృష్ణ, వి.నరేష్‌లను పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగమల్లు, జీ.వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య, వీ.యాదయ్య, దర్శనం వెంకన్న, చిరుమర్తి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



*చిట్యాల రూరల్, జులై 12, ప్రభాతవార్త:*
చిట్యాల మండలం పిట్టంపల్లి, పేరేపల్లి, బొంగోనిచెర్వు గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలకు హెటిరో ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిండిస్ పరిశ్రమ యాజమాన్యం సమకూర్చిన రెండు జతల ఏకరూప దుస్తులు, రాత పుస్తకాలు, రంగుల పెన్సిళ్ళు, జ్యామెట్రీ బాక్స్, ఒక స్కూల్ బ్యాగ్‌తో పాటు తదితర విద్యాసామాగ్రిని శుక్రవారం ఆయా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆ పరిశ్రమ ప్రతినిధి సురేష్, ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్‌గౌడ్, సులోచన, ధనలక్షిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల చదువుకు విద్యా సామాగ్రి వితరణ చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పరిశ్రమ ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పంతో హిండిస్ పరిశ్రమ యాజమాన్యం విద్యాసామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయంతిమాల, దయాకర్, పాండు సైదులు, సంపూర్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి



### మొక్కలను నాటి సంరక్షించాలి - డిఆర్‌డిఓ

*నార్కట్‌పల్లి, జులై 12 ప్రభాతవార్త*
ప్రజల సమస్యల పరిష్కరణ, పెండింగ్‌లో ఉన్న పలు పనులను అదే విధంగా వనమహోత్సవ కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని నల్లగొండ డిఆర్‌డిఓ టి.నాగిరెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పనుల పనుల ప్రగతిపై మండల అధికారులు, పంచాయితీ కార్య దర్శులు, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని, రోడ్లకు ఇరువైపులా దాదాపు ఆరు లక్షల మొక్కలను నాటించి వాటిని సంరోఇంచడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవ ఇధంగా ప్రజా పాలన, ప్రజా వాణి కార్యక్రమాలలో భాగంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశలించి తగు పరిష్కారాలను చేపట్టి సుపరిపాలన అందించడంతో ప్రభుత్వానికి సహకరించాలని , ప్రజలకు మెరుగైన సేవలను అందిచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె. ఉమేశ్, ఎంపిఓ సుధాకర్, ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్ అరుణ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఇజిఎస్ సిబ్బంది, మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతు ప్రయోజనాలకి డిసిసిబి బ్యాంక్



*చిట్యాల, జులై 12, ప్రభాతవార్త:*
రైతుల ప్రయోజనాలకు ఖాతాదారుల శ్రేయస్సే కోపరేటివ్ బ్యాంకు లక్ష్యమని డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. చిట్యాలలోని కోపరేటివ్ బ్యాంక్‌ని ఆయన శుక్రవారం సందర్శించారు. బ్యాంకుని నిర్వహణను పరిశీలించి డిపాజిట్లు, లోన్‌ల గురించి, బ్యాంకులో ఉన్న ఖాతాల గురించి స్థానిక బ్యాంక్ మేనేజర్ కె.అశోక్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలకు కో ఆపరేటివ్ బ్యాంక్ అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని అలాగే ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తుందని అన్నారు. కోఆపరేటివ్ బ్యాంకులో అన్ని బ్యాంకుల్లోలానే లావాదేవీలు నిర్వహించవచ్చన్నారు. బంగారంపై రుణాలను ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా అత్యధిక రుణాలు ఇవ్వబడునని, వ్యవసాయ దారులకు గ్రామాల్లో గృహ నిర్మాణాలకై తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు డిపాజిట్‌లపై అత్యధిక వడ్డీ తెలిపారు. కోఆపరేటివ్ బ్యాంకు సేవలని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కె. అశోక్, అసిస్టెంట్ మేనేజర్ శభనా, నాగరాణి, అశ్విని, రవిచంద్ర, రాజమల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కొన్నట్లయితే క్రిమినల్ చర్యలు

**చిట్యాల, జులై 12, ప్రభాతవార్త:** రేషన్ డీలర్లు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లయితే వారి లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా అధనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. వారి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ చిట్యాల పట్టణం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం షాపుల్ని తనిఖీ చేపట్టారు. కార్డుదారులు బియ్యం అమ్ముకున్నచో వారి యొక్క కార్డుని తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, రెవిన్యూ సిబ్బంది తదితరులున్నారు.



# శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**చిట్యాల, జులై 12, ప్రభాతవార్త:** ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సంఘం మండల కార్యదర్శి జిట్ట సురేష్ పిలుపునిచ్చారు. ఈనెల 13,14,15తేదీలలో నకిరేకల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట దినేష్, చరణ్, పవన్, విజయ్, సాయి, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర

*కేతేపల్లి, జులై 12, ప్రభాతవార్త:*



మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆత్మీయ మిత్రుడు రాచమల్ల సంతోష్ మరియు అతని మిత్రబృందం రఘునందన్‌రావు మెదక్ ఎంపిగా గెలిచినందుకు పటాన్‌చెర్వు మహంకాళి అమ్మవారి గుడి నుండి విజయవాడ వరకు కనకదుర్గ అమ్మవారికి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్ర శుక్రవారం కేతేపల్లి మండల కేంద్రం చేరుకున్న సందర్భంగా కేతేపల్లి మండల అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో స్వాగతం పలకటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# సింగిల్‌విండో డైరక్టర్ స్వామిగౌడ్‌ను పరామర్శించిన దైద రవీందర్

*చిట్యాల రూరల్, జులై 12, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వెలిమినేడు సింగిల్‌విండో డైరక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయపల్లి స్వామి గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆయనను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్నగౌడ్, నాయకులు నాగంపల్లి కిషోర్ కుమార్, రుద్రారపు లక్ష్మయ్య, మామిడి నగేష్, చుక్క గణేష్, దేశపాక మధు, మామిడిస్వామి, కొండ శంకర్, మహ్మద్ ఉమర్, తిరుమల బాలరాజు, అన్నెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 30 పడకల హాస్పిటల్‌గా మార్చాలి

*చిట్యాల, జులై 12, ప్రభాతవార్త:*
చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని బిజెపి జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గ్రామాల ఓపి రోగులు భువనగిరి యాదాద్రి జిల్లాలోని రామన్నపేట మండల పరిధిలోని అనేకమైన గ్రామాల, చౌటుప్పల మండల పరిధిలోని గ్రామాల నుంచి చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నందున హాస్పిటల్ డాక్టర్లు మరియు సూపర్వైజర్‌లు, ల్యాబ్ టెక్నిషియన్లు, స్టాఫ్ నర్సులు సరిపడలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

# చిన్న శ్రీశైలంగా విరాజిల్లుతున్న నిధాన్‌పల్లిగుట్ట

రామన్నపేటజూలై12,(ప్రభాతవార్త)

రామన్నపేట మండలంలోని నిధాన్‌పల్లి గ్రామంలో వెలిసిఉన్న శ్రీ





స్వయంభూ మల్లికార్జున భ్రమరాంబ ఆలయం (మరో పేరు చిన్న శ్రీశైలం)లో స్వామి వారు నిత్య పూజలతో దర్శనమిస్తూ భక్తులు కోరుకున్న కోర్కెలను తీరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు. ఈ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి దేవాలయం(మల్లన్నగుట్ట)పై ప్రతీ యేడు ఫిబ్రవరి నెలలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతాయి. కాగా మల్లికార్జున స్వామి దేవాలయానికి ఒక చరిత్ర కూడా ఉందని భక్తులు ప్రగాఢ విశ్వాసం. మల్లన్నగుట్ట ఎగువ భాగంలో గుహ లోపల మహామునుల తపోస్థలములు, స్వామివారి పుట్టలింగాలు దర్శనమవ్వడం ఇక్కడి ప్రత్యేకత. ఈ గుట్టపై ఉన్న ఆలయంలో నిద్రచేస్తే భక్తులు ఆయురారోగ్యాలు పొందడమే కాకుండా కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఇక్కడి గుట్టపై ఉన్న కోనేటిలో నీటిని తీసుకెళ్ళి పంట పొలాలపై చల్లితే చీడపీడలు తొలిగి పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రతీతి. మల్లన్నగుట్టపై ప్రతీయేడు జరిగే బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు గణపతిపూజ, స్వస్తివాచనము, అంకురార్పణ, ధ్వజస్తంభానికి ధాన్య, పుష్ప,ఫల, పంచగవ్యాధివాస పూజలు నిర్వహిస్తారు. రెండవరోజు జీవధ్వజస్తంభ ప్రతిష్టాపనము, ఆంజనేయస్వామికి అభిషేకాలు, ధ్వజారోహణం, బిల్వార్చణ, శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి వారి వేంచేపు, జాగరణ, తరువాతిరోజు రుద్రచండీయాగం, భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేదపండితులు నిర్వహిస్తారు. ఇంతే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాలకు చెందిన హదరాబాద్ తదితర ప్రాంతాల నుండి అమవాస్య రోజు స్వామి వారి సన్నిధిలో నిద్రించడానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తి రావడం నిత్యకృత్యంగా మారింది. అలాగే సంక్రాంతి పర్వదినాన కొండమీద మహిళలు బోనాలను తయారుచేసి స్వామివార్లకు నైవేద్యంగా సమర్పించి, శివసత్తులతో కలిసి పూనకాలతో భక్తి పారవశ్యంలో మునిగిపోవడం వారి నమ్మకానికి నిదర్శనం.

# అపదలో ఉన్న వారిని లయన్స్‌క్లబ్‌లు అదుకోవాలి

## ఘనంగా లయన్స్‌క్లబ్ వేడుకలు

మిర్యాలగూడ, జూలై 12 (ప్రభాతవార్త)

అపదలో ఉన్న వారిని లయన్స్‌క్లబ్‌లు అదుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ గోల్డెన్ జూబ్లీ వేడుకలు, లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ 51వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గోల్డెన్‌జూబ్లీ లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బకాల్‌వాడ హైస్కూల్‌ను లయన్స్‌క్లబ్ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలన్నారు. రిటైర్డ్ జడ్జి నర్సింహారెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ రవికుమార్, డాక్టర్లు శరత్‌బాబు,ముప్పారామారావు, జాడి రాజుతో పాటు సాధినేని శ్రీనివాస్‌రావులు కంటి అపరేషన్లు చేస్తున్న డాక్టర్ పుల్లారావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు మెమోంటోను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. యన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురు ప్రశంసలు పొందుతున్నారన్నారు.



మాజీ జీఏటి కో-అర్డినేటర్ అమరేందర్‌రెడ్డి గోలి, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ కెవన్‌ప్రసాద్, మాజీ డిస్ట్రిక్ గవర్నర్ యానాల మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ పేద ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలందించాలన్నారు. లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ 51వ కార్యవర్గం అధ్యక్షులుగా యానగండ్ల లింగయ్య, బిఎంనాయుడు, వాస్తు మల్లారెడ్డితో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలోలయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, ఎంఆజె బాలాజీనాయక్, కెఎల్ఎన్ కళాశాలప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఒక చెట్టును పెంచాలి

## -ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి,జూలై12,(ప్రభాతవార్త) :



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నందపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యేలు ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో బయట స్థలంలో మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఆయన సూచించారు. మొక్కలు ఎక్కువగా నాటడం వలన వర్షాలు బాగా కురుస్తాయని, వర్షాలు కురవడం వలన రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. మొక్కలు ఎక్కువగా ఉండడం వలన రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. బావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించగలుగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, వైస్ చైర్మన్ కేసిడి సరళ, కౌన్సిలర్ వై.నరేష్, బత్తుల శ్రీను, ప్రియలత, రామ్‌గౌడ్, సరిత, శ్రీలత, రేణుక, జితేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర జనార్ధన్, జమిలాల్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, బుచ్చిబాబు, అఖిల, ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి (ప్రభాతవార్త):



వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు అధికారులు అప్రమత్తంగా ఉ ండాల ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా ఆసు పత్రిని ఆకస్మికంగా సందర్శించారు. అన్ని వార్డులను పరిశీ లించి పేషెంట్లు వలకరించారు. రిజిస్టర్లు పరిశీలించి పేషెంట్లకు అందుతున్న సేవలు, మందుల వివరాలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత చాలా ముఖ్యమని, పారిశుద్య చర్యలను పక్కాగా నిర్వహించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ఆయన వెంట మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లిఖార్జున్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల నివారణకు చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**- హక్కులకు భంగం వాటిల్లినపుడు కోర్టులను ఆశ్రయించాలి**

**- న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్, జూనియర్ న్యాయవాదులు**

నేరేడుచర్ల జూలై 12 (ప్రభాతవార్త)

భూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చట్టపరంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జిట్టా శ్యా ంకుమార్ అన్నారు. ఆయన శు క్రవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు కావలసిన పలు చట్టాల గురించి వివరించారు. రూ.100ల విలువపై గల ఏ భూమినైనా రిజిస్ట్రేషన్ చేయించుకున్నపుడే చట్టపరంగా హక్కులు వస్తాయనా న్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం గ్రామ పంచాయితీ, మున్సిపల్ రికార్డుల్లోతప్పనిసరిగా పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. భూ వివాదాల్లో ఘర్షణలకు పాల్పడవద్దని గజాల భూమి పంచాయితీల్లో హత్య, నేరాలకు పాల్పడవద్దని పిలుపునిచ్చారు. కక్షలు, కార్పణ్యాలకు పాల్పడవద్దని, భూ ఘర్షణల వల్ల గ్రామాభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఏమైనా భూ సమస్యలు వస్తే సం ప్రదించుకొని మార్పులు, చేర్పులు చేసుకుంటూ పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయ ంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, రశీదు తీసుకున్నట్లయితే పంట నష్టం వాటిల్లితే నష్ట పరిహారం పొందవచ్చన్నారు. జూనియర్ సివిల్ కోర్టు నా ్యయమూర్తి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల హక్కులకు భంగం వాటిల్లినపుడు కోర్టులను ఆశ్రయించవచ ్చన్నారు. 1975 సంవత్సరానికి ముందు పొందిన అసైన్‌మెంట్ భూమిని అమ్ముకునే అవకాశం ఉందని దీని తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తే ఆరు నెలలు జైలుశిక్ష ఉంటుందన్నారు. ఇండ్ల స్థలాల అసైన్డ్ భూములను 20 సంవత్సరాల తర్వాత అమ్ముకోవచ్చన్నారు. అసైన్డ్ భూమిని వంశపారంపర్యంగా సాగు చేసుకునే హక్కు ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 60 లక్షల ఎకరాల అసైన్డ్ భూమి పంపిణీ జరిగిందని ఇది దేశంలో 28శాతం అని పేర్కొన్నారు. కోర్టులోకి వచ్చే కేసులు చట్టపరంగా నిర్ధారణ చేసి పరిష్కరించాల్సి ఉండటంతో పరిష్ా కరంలో జాప ్యం జరుగుతుందన్నారు. భూములు గతంలో ప్రాథమిక హక్కుగాభావించే వాళ్లని కానీ నేడు ప్రాథమిక హక్కు నుండి చట్టంగా మార్చబడిందని పేర్కొన్నారు. చట్టపరంగా మాత్రమే నిర్వాసితులకు నష్టపరిహారం అందించబడుతుందని తెలిపారు. న్యాయవాదులు భూక్యా వాల్లా చట్టం గురించి, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సుంకర ప్రదీప్తి పంటల బీమా గురించి అవగాహన



కల్పించారు. రిటైర్డ్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు సుంకర క్రాంతికుమార్, సైదా హుస్సేన్‌లు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సదస ్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వీరయ్య అధ్యక్షత వహించగా తహసిల్దార్ సురిగి సైదులు, పాలకీడు ఎస్‌ఐ లక్ష్మినర్సయ్య, న్యాయవాదులు మాధవరెడ్డి, రెడ్డిమల్ల వెంకటరమణారెడ్డి, ఆర్‌ఐ నర్సయ్య, గ్రామ కార్యదర్శి పొలిశెట్టి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, సుంకర శ్రీరామ్మూర్తి, వల్లంశెట్ల లచ్చయ ్య, మురళి ప్రసాద్, వల్లంశెట్ల కృష్ణయ్య, వల్లభనేని మాధవరావు, సుంకర వెంకటేశ్వర్లరావు, వీరమాచినేని కృష్ణయ్య, వీరమాచినేని నర్సింహారావు, సైదులు, నాగరాజు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## ..ఎమ్మెల్యేకు వినతి

*మర్రిగూడ,12జులై,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లిలో అంతర్గత సిసి రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని, గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి యువ నాయకుడు మాజి ఎపిటిసి సిలువేరు విష్ణు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో మాజి నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటి మెంబర్ జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిలువేరు విష్ణు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దామెర భీమనపల్లి గ్రామంలో రోడ్లు ధ్వసం అయి వర్షం పడితే నీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ,నీటి నిల్వలో దోమలు,ఈగలు వృద్ధి చెందిన ప్రజలు అనారోగ్య పాలయ్యే ప్రమాదం ఉందన్నారు.అదేవిదంగా డ్రేనేజి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతర్గత సిసి రోడ్లు మంజూరు,అండర్ గ్రౌండ్ డ్రైనేజికి నిధులు మంజూరు చేయాలని కోరారు.దామెర భీమనపల్లి,తానేదార్‌పల్లి రహదారిని బిటి రోడ్డుగా మార్చాలని, గ్రామం నుండి సరంపేట,శివన్న గూడెం వరకు రోడ్డు పునరుద్దరణ,పెద్దమ్మగుడి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలన్నారు.గంగాభవాని రోడ్డుకు నిధులు కేటాయించాలని, దామెర



భీమనపల్లినుండి దామెర,నవేళ్లగూడెం మీదుగా చిట్టెంపాడు వరకు బిటి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న జింకలను అటవి ప్రాంతాలకు తరలించాలని,వాటి బెడదనుండి పంటలను కాపాడాలని ,తదితర సమస్యలను వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజి ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ,పాక నగేష్, యాదయ్య, బంతిలాల్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పాలనాతీరు మారలేదు

## ... కృష్ణ కృష్ణా....

*మర్రిగూడ,12జులై,ప్రభాతవార్త:*

గ్రామాలలో అధికారుల పాలన అటకెక్కింది అనడంలో సందేహం లేదు. ప్రజా ప్రతినిధుల కాల వ్యవధి ముగిసిన తరువాత ప్రత్యేక అధికారులు,కార్యదర్శులకు గ్రామాల్లోని ప్రజా అవసరాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం సిఎం అనుముల రేవంత్‌రెడ్డి కార్యక్రమాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారు.ముందే సీజనల్ వ్యాధులు.కలుషితమైన నీరుతో పలు గ్రామాల్లో ఇప్పటికే మంచానపడ్డ రోగులు తల్లడిల్లుతున్నారు.కనీసం వైద్య ,గ్రామీణ కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు ఆ రోగులవైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. ముఖ్యంగా పలు గ్రామాల్లో రెండు నెలలుగా కృష్ణా పైపులైన్‌ల లీకేజితో వందల మీటర్ల పొడవునా రహదారివెంట నీరు ప్రవహిస్తున్నప్పటికీ వాటికి మరమ్మత్తులు చేయాలనే అలోచన,విధులు నిర్వహించాలని తపన ఏమాత్రం లేకపోవడం కార్యదర్శుల నిర్లక్ష్యానికి నిదర్శనం మర్రిగూడ మండల కేంద్రం భారత్ గార్డెన్ ఎదురుగా మెయిన్ పైపులైన్ పగిలిపోయి కనీసం ప్రతిరోజు ఎకరం వరి పంటకు సరిపోయే నీరు లీకేజి అవుతున్నా



అధికారులు చూస్తున్నారుకానీ మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచన ఇటు ఆర్‌డబ్ల్యూసిగానీ, అటు వాటర్‌గ్రిడ్ అధికారులుకానీ చెవినపెట్టు కోకపోవడం ప్రభుత్వ ఆదేశాలకు నిర్లక్ష్యంగా భావించవచ్చని ఇక్కడి గ్రామస్తులు, కాలనీవాసులు ,ప్రయాణి కులు వాపోతున్నారు. ఇకనైనా చర్యలు చేపట్టి మెయిన్ రోడ్డుపై కృష్ణా వాటర్ పైప్ లీకేజికి మరమ్మత్తులు చేపట్టి నీరు కలుషితం కాకుండా చూడాలని, సీజనల్ అంటువ్యాధులు రాకుండా కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కౌలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి



**చండూరుగ్రట్టుపల్,12జులై,ప్రభాతవార్త:** కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని,రుణ గుర్తింపుకార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండల శ్రీశైలం అన్నారు. శుక్రవారం గట్టుప్పల మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు.కౌలు రైతులు సర్వే బృందానికి తమ సమస్యలు వివరించారు.కౌలు రైతులకు రైతు బంధు,రుణమాఫి ,పంట రుణాలు ప్రభుత్వం అందించాలని కౌలు రైతులు అన్నారు.వ్యవసాయ పంటలమీదే ఆధారపడి జీవిస్తున్న వారు పంట రుణాలు అందడం లేదని అన్నారు.ధరణి సమస్యలు ప్రతి గ్రామంలో అధికంగా ఉన్నాయని,భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పంట రుణాలపై బ్యాంకర్లు ,అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.రైతులందరికీ వయసుతో నిమిత్తం లేకుండా భీమా ఇన్సూరెన్స్ ప్రతి గ్రామానికి ఒక యూనిట్‌గా తీసుకుని వర్తింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ మారయ్య, జి.శౌరెడ్డి, వల్లూరి మల్లేశం, ఎట్టయ్య,టేకుమెట్ల కృష్ణ, భీమనపల్లి నరసింహ, పెంటయ్య, చింతకాయల సత్తయ్య, బి.మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల విద్యావ్యవస్థకు ముస్తఫా ఒక నిఘంటువు

*గట్టుప్పల్/మర్రిగూడ,12జులై,ప్రభాతవార్త:*

నాటు కుంటుబడిన మర్రిగూడ విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత ముస్తఫాకు దక్కిందని గట్టుప్పల్ ఇంచార్జ్ ఎంఈవో ఎలికట్టె గురువారావు అన్నారు.శుక్రవారం గట్టుప్పల్ మండలం అంతంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు పదవి విరమణ సందర్భంగా మహ్మద్ ముస్తఫా షాహిన్ బేగం దంపతులకు ఆ పాఠశాల ఉపాద్యాయ బృందం ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఫ్లోరోసిస్ విముకినత పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల విద్యావ్యవస్థకు ఒక నిఘంటువుగా ముస్తఫా ఉపాద్యాయులుగా,ప్రధానోపాద్యాయులుగా కొనసాగుతూ ఎందరినో విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. పలువురు ఉపాద్యాయులు, రిటైర్డ్ ఎంఈవో మాట్లాడారు. ఉపాద్యాయ వృత్తిలో ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని విశిష్ట సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారులు అశోక్‌వర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రధానో పాద్యాయులు జయప్రద, శారద, నాగయ్య, సులేమాన్,రవీందర్ రావు, వీరేశం, శ్రీ రమణ,శర్మ, అనిత, ఆయా పాఠశాలల ఉపాద్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.






# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి


*చండూరు రూరల్,12జులై,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చండూరు మండలంలోని 11 గ్రామపంచాయతీలలో 20మంది లబ్దిదారులకు5 లక్షల 4వేల రూపాయలను మంజూరు చేయించారు.చెక్కులను సంబందిత గ్రామాలలో శుక్రవారం పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, సుజావుద్దిన్,పల్లె వెంకన్న,పోలు వెంకట్‌రెడినడ,గంట సత్తయ్య,భూతరాజు ఆంజనేయులు,అబ్బనబోయిన లింగయ్య,సాపిడి రాములు, ఇరిగి రాజు, నాతాల విష్ణువర్ధన్‌రెడ్డి,గంట తులసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

*చండూరు రూరల్,12జులై,ప్రభాతవార్త:*



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చండూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన రాసాల పెద్ద నరసింహకు సిఎం రిలీఫ్ ఫండ్ 36వేల రూపాయలను మంజూరు చేయించారు.ఇందుకు సంబందించిన చెక్కును శుక్రవారం నరసింహకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్, చామలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్య, ఉపాధ్యక్షులు పగిళ్ల అంజయ్య, రాచమళ్ల మణిపాల్ రెడ్డి,కాటం సాయిలు,నాగటి శంకర్,కాటం రవి, నేర్లకంటి వెంకన్న, శంకరయ్య, పాండయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగరిగారి ప్రీతమ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*మునుగోడు,12జులై,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నాగరిగారి ప్రీతమ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.హైద్రాబాద్‌లోని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాగరిగారి ప్రీతమ్‌ను శాలువా కప్పి సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**-రెండవ రోజు కొనసాగుతున్న స్వచ్ఛ**

*మిర్యాలగూడ, జూలై 12 ప్రభాతవార్త*





పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు.స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అధ్వర్యంలో సంతోష్‌నగర్‌లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మురికి కాలువల్లో పూడికతీసి బ్లీచింగ్ చల్లారు. దోమల వ్యాప్తి అరికట్టేందుకు నీరు, వ్యర్థాలు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. వార్డు అంతటా బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలని అదేశించారు. అనంతరం వార్డు ఇంచార్జిజానకీరాంరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఇంట్లో రెండు మొక్కలు నాటేందుకు పాటుపడుతానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, వివిధ వార్డు ఇంచార్జిలు వెంకటకృష్ణ, పాతూరి శరత్, గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ఉపేందర్, మట్టయ్య, అరుణ్, కృపాకర్‌రెడ్డి, అచ్చిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రత్యేక గుర్తింపు

*మిర్యాలగూడ, జూలై 12 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసినప్పుడే విద్యార్థుల మనసులో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు అన్నారు.అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలం వీర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు అత్మీయ సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు నసీమున్నీసాబేగం, హరితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంతులునాయక్, ఉపాధ్యాయులు శంకర్, రాంప్రసాద్, జానయ్య, ఎస్ఎంసి చైర్మన్ సిపాయినాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దీర్ఘకాలిక రుణాల చెక్కులు పంపిణీ

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 12 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం నందు రైతులకు మంజూరైన దీర్ఘకాలిక రుణాలకు సంబంధించిన చెక్కులను శుక్రవారం సంఘ చైర్మన్ జక్కుల నరేందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ పిఏసిఎస్ నందు రైతులకు కావలసిన ఎరువులు, విత_నాలు అందుబాటులో ఉంటాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలనా న్నరు. ఈ కార్య క్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు జక్కుల మల్లమ్మ, ఇందిరాల లక్ష్మి, కందుల పద్మ, శ్రీను, వెంకటేశ్వర్లు, దుగ్గి బ్రహ్మం, లచ్చీరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

*మేళ్లచెరువు జూలై 12 ప్రభాతవార్త*

స్థానిక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారి సన్నిధిన శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, మహాలక్ష్మిదేవి అమ్మవారి సన్నిధిన సామూహిక కుంకుమార్చనలు,పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, నరగిరినా దుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యతిరాజపురంతండాలో ఇంటింటికి మొక్కలు పంపిణీ

*మేళ్లచెరువు జూలై 12 ప్రభాతవార్త*



మండలంలోని యతిరాజపురంతండాలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న 290 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఆరుమొక్కల చొప్పున మందార, గోరింట, గులాబి, మునగ, లక్ష్మితులసి, గన్నేరు మొక్కలను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, గ్రామ పంచాయితీకార్యాలయంలో, రహదారులకు ఇరువైపులా గానుగ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ పెద్ది శ్రీనివాసగౌడ్, కార్యదర్శి గోరుగంటి దీప్తి, రాంబాబు, సైదులు, సైదా, సైదావటి, సైదమ్మతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

**- రేషన్ డీలర్లు సమయ పాలన పాటించాలి**

**- ఆర్డీవో వి.శ్రీనివాసులు**

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 12 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు. హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ నెం.4005017, గరిడేపల్లి మండలం రాయినిగూడెం రేషన్‌షాప్ నెం.400 4014లను శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించి వినియోగదారులకు పంపిణీ చేసిన బియ్యం మంజూరైన బియ్యం క్వింటా వరకు లెక్కల్లో తేడాలు ఉండటంతో వారిపై క్రమశిక్షణ చర్యలకు నోటీస్ జారీ చేశారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేసే సమయ పాలన పాటించాలని, రేషన్ బియ్యం పక్కదారి పడితే 6ఏ కేసుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అన్ని మండలాల్లో తహసిల్దార్లు, గిర్దావర్లు, ఇతర అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డిటిసిఎస్ రాజశేఖర్, ఆర్ఐపోటు సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# మొక్కలు నాటండి సంరక్షించండి

**ఎమ్మెల్యే బిఎల్అర్**

*మిర్యాలగూడ, జూలై 12 ప్రభాతవార్త*



పర్యావరణహితం కొరకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటండి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకుకృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకుశుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ లేఅవుట్-4లో చేపట్టిన వనమా ఉత్సవ కార్యక్రమంలోమొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్పెషల్‌డ్రైవ్‌లో పట్టణాన్ని చెత్తరహితంగాతీర్చిదిద్దడంతో పాటు అన్ని వార్డుల్లో ప్రతి ఇంట్లో రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఇదీ ఏదో ప్రచారంకోసం చేపట్టిన కార్యక్రమాలు కాకుండా ప్రజాభాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంలో నిరంతరం ప్రజా ప్రతినిధులు అధికారులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, కౌన్సిలర్ స్రవంతిశ్రీనివాస్, ఇఇ శ్వేత, మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓ మామిడాల శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్**

*మిర్యాలగూడ, జూలై 12 ప్రభాతవార్త*



పదవీ విరమణ పొందినప్పటికీ ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ తాజా మాజీ ఎంపిటిసి ఇస్లావత్ సుజాతబాలునాయక్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మెమోంటోలను అందజేశారు. అనంతరం సుజాతబాలునాయక్ మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు, తాగునీరు, డ్రైనేజీ కాల్వల నిర్మాణంతో పాటు పలు మౌళిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన పదవీ కాలంలో సహరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, గిరిబాబు, లచ్చబాబు, అంజి, సేవానాయక్, రమేష్, అంగన్‌వాడీ టీచర్ సకు తదితరులు పాల్గొన్నారు.

# తొండ గ్రామపంచాయతీని పరిశీలించిన ఎంపీడీవో

*తిరుమలగిరి,జూలై12,ప్రభాతవార్త :*

మండలంలోని తొండ గ్రామపంచాయతీని ఎంపీడీవో లేబర్ శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించి నర్సరీను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి ఉన్నారు.

# పోరాటాలతోనే ప్రజాసమస్యలకు పరిష్కారం

*గరిడేపల్లి, జూలై 12 (ప్రభాతవార్త*

ప్రజా ఉద్యమాలు నిర్మించి పోరాటాలు చేయడం ద్వారానే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గరిడేపల్లిలోని త్రిపురం వెంకటరెడ్డి స్మారక భవనంలో శుక్రవారం జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో హక్కులను సాధించుకున్నామని తెలిపారు. నేడు సంక్షేమ పథకాలు పాలకులు అందిస్తున్నారంటే కమ్యూనిస్టుల పోరాటల ఫలితమేనన్నారు. కేంద్రంలో బిజెపి మాయమాటలతో మూడవసారి బలహీనమైన ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చిందన్నారు. బిజెపి పాలకులు ఇకనైనా కళ్ల తెరిచి రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో స్థానిక సంస్థలలో పార్టీ బలాన్ని పెంచుకుని ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. త్రిపురం




సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంభాల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు ఎల్ల అంజన్‌రెడ్డి, కడియాల అప్పయ్య, మామిడి శ్రీనివాస్, చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, అంబటి గోవిందరెడ్డి, ప్రధాని సైదులు, వేశాల ఆంజనేయులు, ఈశ్వరాచారి, గోవిందు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో గరిడేపల్లి ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటి డిఎంఎచ్‌వో

*గరిడేపల్లి,జూలై 12 (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనికీ చేసి పరిస్థితిని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా చెప్పి ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి నివేదికను అందించాలని ఆదేశించటంతో సాయంత్రం హుటాహుటిన డిప్యూటి డిఎంఎచ్‌వో చంద్రశేఖర్ గరిడేపల్లి ఆరోగ్యకేంద్రానికి వచ్చారు. ఆరోగ్యకేంద్రంలోని రికార్డులు, స్టాక్ రిజిస్టర్, ఒపి రిజిస్టర్ ఎలాంటి వివరాలు లేకపోవటంతో వైద్యాధికారిపై సీరియస్ అయ్యారు. సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీశారు. వృత్తి పట్ల నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్యకేంద్రంలోని పరిస్థితిని చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్యకేంద్రం పనితీరు మారాలని ఆయన ఆదేశించారు. పనితీరు మార్చుకోకపోతే విధాన పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

*నూతనకల్,12జూలై,(ప్రభాతవార్త:*



ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపిడివో సునీత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. మానవ మనుగడకు జీవనాధారమైనటువంటి మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపవో శశికళ, ఎపివో శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఫీల్డ్ అసిస్టెంట్ లింగాల మల్లేష్, ఉపాధిహామీ కూలీలు ,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు సహజమేబాధ్యతతో పని చేయండి

*త్రిపురారం,12జూలై,(ప్రభాతవార్త:*



సమాజ స్పృహతో సామాజిక బాధ్యతతో కూడిన ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ,దానిని సక్రమంగా నిర్వర్తించడంలో ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా స్థానిక హైస్కూల్లో పని చేస్తున్న పూర్వ ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన నందిపాటి గోపిలతో పాటు ఉపాధ్యాయులు మక్లా నాయక్, అంజమ్మ, శ్రీదేవి,దుర్గా మల్లేశ్వరిలను పాఠశాల ఉపాధ్యాయ,విద్యార్థుల బృందం ఘనంగా శుక్రవారం సన్మానించి వీడ్కోలు పలికారు.ఆదేవిధంగా బదిలీపై నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు విజయలక్ష్మి,శ్రీనివాస్,లక్ష్మి,ఝాన్సీ,లలిత,జ్యోతి తదితరులకు స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య,నరసింహస్వామి,మాలోత్ ధశరథ నాయక్

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

*నూతనకల్,12జూలై,(ప్రభాతవార్త:*



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవాన్ని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో భగత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసిన సామ రవీందర్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో యూత్ సభ్యులు వారికి సన్మాన మహోత్సవాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్ష కార్యదర్శులు చూడి విజయ్‌రెడ్డి, పవన్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, వెంకటాచారి, సదానంద చారి, సుమన్, సందీప్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

*నూతనకల్,12జూలై,(ప్రభాతవార్త:*



పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మండల తహసీల్దార్,మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శితో పాటు అంగన్వాడీ టీచర్లకు,వైద్య సిబ్బందికి పరిశుభ్రత,ప్లాంటేషన్,ప్రాపర్టీ టాక్స్‌లపై చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుదాకర్, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

### ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలి

*గరిడేపల్లి జూలై 12 (ప్రభాతవార్త*



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన బోధన అందించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ పాఠశాలలో పనిచేసినప్పటికి ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడిఖ బదిలీ అనేది సాధారణమని కాని పనిచేసిన చోట అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు వస్తుందన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతు కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు ఆయన స్వాగతం పలికారు. అనంతరం బదిలీ అయిన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, రాజమహేందర్, జానకిరాములు, మహేష్‌తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రాయినిగూడెంలో.**

మండలంలోని రాయినిగూడెం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారిని ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరెడ్డి, బూర వెంకటేశ్వర్లు, నర్సింహారావు, విజయనిర్మల, శాంతికుమారి, శశికళ, కల్పన, ప్రదీప్, స్పెషల్ ఆఫీసర్ కుర్మయ్య, కార్యదర్శి సుధీర్, గ్రామపెద్దలు సందీప్, రామస్వామి, దోసపాటి బిక్షం, గుండు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ ఆదేశాలతో గరిడేపల్లి ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటి డిఎంఎచ్‌వో

*గరిడేపల్లి,జూలై 12 (ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనికీ చేసి పరిస్థితిని జిల్లా వైద్యాధికారికి ఫోన్ ద్వారా చెప్పి ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి నివేదికను అందించాలని ఆదేశించటంతో సాయంత్రం హుటాహుటిన డిప్యూటి డిఎంఎచ్‌వో చంద్రశేఖర్ గరిడేపల్లి ఆరోగ్యకేంద్రానికి వచ్చారు. ఆరోగ్యకేంద్రంలోని రికార్డులు, స్టాక్ రిజిస్టర్, ఒపి రిజిస్టర్ ఎలాంటి వివరాలు లేకపోవటంతో వైద్యాధికారిపై సీరియస్ అయ్యారు. సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీశారు. వృత్తి పట్ల నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరోగ్యకేంద్రంలోని పరిస్థితిని చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్యకేంద్రం పనితీరు మారాలని ఆయన ఆదేశించారు. పనితీరు మార్చుకోకపోతే విధాన పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై తుర్కపల్లి మండల కేంద్రంలోని హై స్కూల్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోడ భాగ్య మాట్లాడుతూ.. సంవత్సరకాలంగా కోడిగుడ్ల బిల్లును చెల్లించడం లేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, యూనిఫామ్ ఇవ్వాలని, సబ్సిడీతో బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మధ్యాహ్న భోజన కార్మికులు బి.పాషా తస్లీమా, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నమిల ఉన్నత పాఠశాలలో ఘనంగా బదిలీ వీడ్కోలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలో నమిల ఉన్నత పాఠశాలలో బదిలీ కాబడిన ఉపాధ్యాయులను శుక్రవవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రధానో పాధ్యాయులు మన్నె శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా మాజీ ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని నడిపించారు. బదిలీ కాబడిన ఉపాధ్యాయులను శ్రీనివాసరెడ్డి సన్మానించగా కొత్తగా చేరిన వారికి ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వి.భారతీ, టి.ప్రసన్నకుమారి, జి.బుగ్గారెడ్డి, ఎండి.హసనోద్దీన్‌లను సత్కరించారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత 9 సంవత్సరాలుగా పాఠశాల నిర్వహణలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మమతా రమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నమిల భరత్ కుమార్, అఖిల్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాధారాణి, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, వీరస్వాములు పాల్గొన్నారు.



# అధ్వానమైన బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని సుంకిశాల పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు అద్వానంగా మారిన రెండు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలని శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సుంకిశాల గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్యలు మాట్లాడుతూ.. సుంకిషాల గ్రామ పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిషాల గ్రామం వరకు గల బీటీ రోడ్డు రెండు కిలోమీటర్లలోపు పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. అదేవిధంగా సుంకిశాల గ్రామం నుండి వెలువుర్తికి వెళ్లే బిటీ రోడ్డు గుతంతల మయమయిందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి 30లోపు మండల వ్యాప్తంగా ఏర్పడిన సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ చెరుకు జంగయ్య, సీపీఎం సీనియర్ నాయకులు గుర్రం సత్తిరెడ్డి, పబ్బతి గాని సత్తయ్య, పోలేపల్లి పెద్దస్వామి, మొగిలిపాక బొందయ్య, పోలేపల్లి రాములు, నారకట్పల్లి ఎల్లయ్య, ఈర్లపల్లి మల్లేశం, ఎడవెల్లి రాములు, ఈర్లపల్లి నరసింహ, పోలేపల్లి ముత్యాలు, మొగిలిపాక సత్తయ్య, దేశపాక శేఖర్, వరకాంతం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి కామ్రేడ్ నోముల రామిరెడ్డి ఆశయాలను సాధిద్దాం

వలిగొండ ప్రభాతవార్త:

అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో నోముల రామిరెడ్డి 18వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక ఆయన స్థూపం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కరల్లి సురేందర్, మాజీ సర్పంచ్‌లు కీసరి రాంరెడ్డి, కాసుల కృష్ణ, మాజీ ఎంపీటీసీ పబ్బతి మల్లేశం, సీపీఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్ఐలకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట ఎస్సైగా విధులు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీపై వెళ్లగా ప్రస్తుతం రాజాపేట ఎసఃగా బాధ్యతుల చేపట్టిన నాగుల ఉపేందర్ యాదవ్‌లకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానం జరిగింది. ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాముగళ్ళ శ్రీనివాస్, రాజాపేట టౌన్ అధికార ప్రతినిధి కోయ కనకయ్య, రాజాపేట టౌన్ సహాయ కార్యదర్శి సిరిపంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# హైదరాబాదులో పలువురి ప్రశంసలు పొందిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి

ఆలేరు ప్రభాతవార్త:



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని హైదరాబాదులో పలువురు ప్రశంసించారు. ఇటీవల జరిగిన ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఇన్చార్జిగా ఉన్న డాక్టర్ వంగపల్లి ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా నివాసంలో వారిని కలిసిన సందర్భంగా డాక్టర్ వంగపల్లిని శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ రాంనగర్ గుండు ప్రాంతంలోని గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణ గౌడ్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ ఆధ్వరనంయలో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంల శ్రీ రేణుక ఎల్లమ్మ భక్త బృందం సభ్యులు, ఐవిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# డప్పులను అందజేస్తున్న శ్యామల శ్రీశైలం

గుండాల ప్రభాతవార్త:



వస్తా కొండూరు గ్రామంలోని మహంకాళి జాతరను పురస్కరించుకొని తమ గ్రామ కళాకారులపై అభిమానంతో శుక్రవారం మద్దెల డప్పులను ఆ గ్రామ స్తానికులు శ్యామల శ్రీశైలం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులు వాళ్ళ కళలలు అంతరించి పోకూడదు అనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో అందజేశానని, వారి కళ్ళల్లో ఆనందం నాకు సంతృప్తినిస్తుందని, అందుకకే జాతరకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి వాళ్లకు మేలు జరగాలని కోరుకుంటూ అందజేశానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్యామల శ్రీశైలంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు సూరారం భాష, చెట్టి పల్లి రామ చంద్రయ్య, దర్దయ్య, సోంమల్లు, లింగాల అనిల్ గౌడ్, బట్ట మేకల ఇంద్రపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం మహిళల ప్రత్యేక పూజలు

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో మహిళలు వరుణ దేవుడు కరుణించి వర్షం కురవాలని శుక్రవారం బొడ్రాయికి నీళ్ల పోయడం, పసుపు కుంకుమలతో అభిషేకించడం, అందరూ వరుణ్ దేవుని వేడుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వాన దేవుని పాటలతో బతుకమ్మ ఆడడం, వర్షాలు కురిపించి తమ పంటలు ఎండిపోకుండా చూడాలని వరుణ్ దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు బండారపు బాలమని, కలకెల్లం కలమ్మ, సరిత, ఒట్టుపల్లి అంజమ్మ, శంకరమ్మ, బండారి అనిత, అలివేలు, వేముల వినోద, పశ్చిమట్ల రేణుక, రాగిరి లతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 12 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్రై డే, డ్రై డే కార్య క్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో మున్సిపాల్టీ సిబ్బంది వార్డులోని డ్రైనేజీలలో పూడికలుతీసి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వా ్యధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక ్కరు తమ ఇంటితోపాటు ఇంటి చుట్టూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నియంత్రించాలంటే మురికి నీరు నిల్వ లే కుండా చూసుకోవాలన్నారు.



పట్టణంలోని అన్ని వార్డుల్లో రాత్రి సమయాల్లో దోమల నియంత్రణకు ఫాగింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం పట్ల శ్రద్ధ చూపాలి

**పరిసరాల పరిశుభ్రత, వన మహోత్సవం పట్ల శ్రద్ధ చూపాలి**

మేళ్లచెరువు జూలై 12 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం గ్రామంలో శు క్రవారం వన మహోత్స వం , పారిశుద్ధ్యం, పరిశుభ్రత, డ్రై డే, కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్య క్రమాల్లో పాల్గొన్న ఎంపివో గోపి మాట్లాడుతూ చికెన్‌గున్యా, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా అనేక సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు, దోమలను నివా రించాలన్నారు. పురవీధులు, మురికి కాలువలు, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. త్రాగునీటి సరఫరాలో పైపులు లీకేజీ లేకుండా చేసుకోవాల ని, లీకేజీలు ఉన్నచోట మరమ్మ తులు చేయాలలని కలుషిత నీరు తాగితే అనేక వ్యాధులు సంభవిస్తాయన్నారు. గ్రామాల్లో మంచి నీటి టా ్యంకులను క్లోరినేషన్ చేపట్టి పరిశుభ్రపరచాలన్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక ్కలను . నర్సరీ, పల్లె ప్ర కృతివనంలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి ము నావత్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీరయ ్య, జ్యోతితోపాటు స్థానిక ప్రభుత్వ సిబ్బంది పాల్గొనా ్నరు.



## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల జూలై 12 (ప్రభాతవార్త)



పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమీషనర్ యడవెల్లి వెంకటరెడ్డిలు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డెంగ్యూ నివారణలో భాగంగా శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో గృహస్థులు గృహంతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుతూ రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పలు గృహాల్లో వృధాగా ఉన్న వస్తువులను, నీటి నిల ్వలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షేక్ షహనాజ్, షేక్ బా షా, తాళ్లూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, నూకల సుగుణమ్మ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

నేరేడుచర్ల జూలై 12 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక పరిధిలో శాంతినగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పేద విద్యా ్యర్థులు చదువుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నోట్‌బుక్స్ పంపిణీ కార్య క్రమ ం స్ఫూర్తిదాయకం అని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులతో నిత్యం వ్రాత అంశాలు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలను ధారాళంగా చదవడంలో ప్రోత్స హించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత, ప్రధాన కార్యదర్శి జి.సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి, చిత్రం విశ్వనాథ్, ప్రధానోపాధ్యాయురాలు మానస, మాజీ ప్రధానోపాధ్యాయురాలు కె.అనసూయ, ఎండి. మజీదా తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి క్రాంతినికేతన్ చేయూత

నేరేడుచర్ల జూలై 12 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయితీ పరిధిలోని లాల్‌లక్ష్మీపురంకు చెందిన నిరుపేద విద్యార్థి శనగాని వంశీకి క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ రూ.20వేల విరాళాన్ని శుక్రవారం పెంచికల్‌దిన్న న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు జిటా ్ట శ్యాంకుమార్, మారుతి ప్రసాద్‌లు అందజేశారు. శనగాని వంశీ తండ్రి చిన్నతనంలో చనిపోయి తల్లి కూలీ పనులకు వెళుతూ ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా ఆర్ఆర్‌బి బ్యాంక్ పివో ఉద్యోగాల శిక్షణ కోసం కోచింగ్‌కు వెళ్లే ఆర్థిక స్థోమత కూడా లేకపోవడంతో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థను ఆశ్రయించగా మిత్రుల సమాచారంతో సేకరించిన ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ



అధ్యక్షుడు సుంకర క్రాంతికుమార్, బార్ అసోసియేషన్ జాయింట్‌సెక్రటరీ సుంకర ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 12 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధా ్యయులుగా పని చేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు అన్నపూర్ణ,సైదా, సునీల్, షమీలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. అదేవిదంగా పాఠశాలకు బదిలీపై నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు మహబూబి జానీ, వెంకటయ్య, చిన్నప్ప, ప్రియాంక, రవి, సత్యనారాయణలకు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, వేముల శ్రీనివాస్, బేబిరాణి, కర్నె వెంకటేశ్వర్లు, పతంజలి శాస్త్రి, భవాని, సైదులు, నాగలత, సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులున్నారు.

## నిబంధనలు పాటించకుండా ఎంబి కాలువ పనులు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 12 (ప్రభాతవార్త)



నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులను నిబంధనలు పాటించకుండా చేస్తున్నారని ఉస్మానియా యూనివర్సిటి జెఏసి నాయ కులు సోమగాని నరేందర్‌గౌడ్, ప్రజా కళాకారుడు బాదె నర్సయ ్యలు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పరిధిలో జరుగుతున్న ఎంబి కాలువ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు లేకుండా కాలువ నిర్మాణ పనులు జరుగుతున్నాయని దాని ద్వారా కాలువ సైడ్ వాల్స్ లైనింగ్, అడుగు భాగం, కాల్వకట్ట త్వరగా శిథిలమై పోతుందన్నారు. నిబంధనల ప్రకారం వాడవలసిన ఇసుక, కంకర, సిమెంట్‌లను సరైన నిష్పత్తిలో వాడటం లే దన్నారు. వెంటనే సంబంధిత అధికారులు లైనింగ్ పనుల నుండి తగిన శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌లో టెస్ట్ చేసి నాణ్యతను గుర్తించి, నాణ ్యత ప్రమాణాలు లేకుంటే కాంట్రాక్టర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వీరభద్రం, సైదులు తదితరులున్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 12 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. ఈ కార ్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదులు, యరగాని గురవయ్య, లక్ష్మి, అనసూయ, సౌజన్య, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కస్తూర్బాగాంధీ పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి సాగర్, జూలై 12, ప్రభాతవార్త:

కస్తూర్బాగాంధీ పాఠశాలకు, బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరె రమేష్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం తిరుమలగిరి మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సుమారు 3 సంవత్సరాల నుంచి కడుతున్నామని కాలం దాటేస్తున్నారే తప్పా కట్టడం లేదన్నారు. అద్దె భవనంలో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని, వర్షానికి కంటి మీద కునుకు లేకుండా నిద్రపోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు



ఇప్పటికైనా స్పందించి సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని 5 వాహనాలు సీజ్

## -నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తాం

తుంగతుర్తి, జూలై 12 ప్రభాతవార్త:

మండలంలోని నెంబర్ ప్లేట్‌లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు చేసినప్పటికినీ ద్విచక్ర వాహనదారులు నెంబర్ ప్లేట్లను అమర్చక పోవడం ఎన్నోసార్లు ఫైన్ విధించినప్పటికి పట్టించుకోకపోవడంతో జిల్లా ఎసీ ్ర ఆదేశాల మేరకు నెంబర్ ప్లేట్ లేనిది చక్ర వాహనదారుల 5 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఏడుకొండల్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు వాహనానికి ఇన్సూరెన్స్ హెల్మెట్ లేని



వారికి ఫైన్ విధించామని, ద్విచక్ర వాహనదారులు చలాన్ రూపంలో కట్టి వాహనాలు నడుపుకోవాలని వారు హెచ్చరించారు. వాహనాలు ఫైన్ కట్టని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయకూడదని వాహనదారులు హెచ్చరించారు.

# పంచాయతీ కార్యదర్శిని నియమించాలని సీపీయం నిరసన

మోత్కూరు, ప్రభాతవార్త :

కార్యదర్శి లేక ప్రత్యేక అధికారి రాక, గత 20 రోజులుగా అధికారుల పర్యవేక్షణ లేక, పనులు కుంటుపడిన పాలడుగు గ్రామపంచాయతీకి వెంటనే కార్యదర్శిని నియమించాలని సీపీయం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామపంచాయతీకు కార్యదర్శిని నియమించాలని కోరుతూ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. గత నెల 22వ తేదీన పంచాయతీ కార్యదర్శి సెలవు పెట్టి వెళ్లగా, సర్పంచ్ స్థానంలో ప్రత్యేక అధికారిగా నియమితులైన మోత్కూరు డీటీవో గ్రామానికి రావపోవడంతో గ్రామంలో




పారిశుద్ధ్యం, వీధిలైట్లు లాంటి అనేక సమస్యలు కుంటు పడ్డాయని అన్నారు. దీంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ఆవేదన చెందారు. వెంటనే పంచాయతీ కార్యదర్శిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యుడు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, పంగ పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

## -ఐద్వా, సీపీయం నాయకులు

మాడ్గులపల్లి, ప్రబాతవార్త :

ఆకతాయిల వేధింపుల కారణంగా మనస్థాపానికి గురై గడ్డిమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామపంచాయతీ చింతలగూడెం గ్రామానికి చెందిన కొత్త కళ్యాణి తల్లిదండ్రులు కొత్త కళ్యాణి రామలింగంను శుక్రవారం ఐద్వా, సీపీఎం పార్టీ నాయకులు పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. ఆత్మహత్యకు కారణమైన నిందితులను ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం శోచనీయమని అన్నారు. దేశంలో మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు అమలు చేసినప్పటికి వాటిని అమలు పరచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా



అద్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధనశశిధర్‌రెడ్డి, సీపీయం మండల కార్యదర్శి రోండి శ్రీనివాస్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, మండల కార్యదర్శి తంగెళ్ల శ్రీనివాస్, గాదె పద్మమ్మ, సీపీయం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెంటమళ్ల సుకన్య, కౌసల్య, కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, రవి, పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి దుర్మరణం

మాడ్గులపల్లి, జూలై12,ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో వ్యక్తి దుర్మరణం పొందిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుసుమవారిగూడెం వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామానికి చెందిన తిరుగుడు వెంకన్నయాదవ్ శుక్రవారం ట్రాక్టర్ హీల్స్ వేసుకుని వెళ్తుండగా సూర్యాపేట జిల్లా కుసుమవారిగూడెం వైన్స్ షాపు సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో వెంకన్న ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు

ఉన్నారు. వెంకన్న మం ణవార్తతో వ మాడ్గు లపల్లి మండలం కల్వ లపాలెం గ్రామంలో వి ాధఛాయలు అలు ముక న్నాయి.





# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# ఉద్యోగులకు బదిలీ సహజం : డిఈఓ

నాగారం 12 ప్రభాతవార్త



ఉద్యోగులకు బదిలీలు సహజమని సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పసునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ధారా శ్రీనివాస్, ఎంఈఓ బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు బింగి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల సిబ్బంది వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



నాగారం 12 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రింగు రాంబాబు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని వ్యతిరేక శక్తులు ఆయనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన కొద్ది కాలంలోనే అనేక అభివృద్ధి పనులు చేశారని అన్నారు. కావాలని బురద చల్లే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ మస్తాన్, సూర్యాపేట జిల్లా నాయకులు ఆకారపు శ్రీను, తాటిపాముల నరసింహ, జానీ యాదవ్, శంకర్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్‌ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి,జూలై12,ప్రభాతవార్త :

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 2024 -2025 విద్యాసంవత్సరానికి గాను ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూప్ ప్రథమ సంవత్సరానికి మిగిలి ఉన్న ఖాళీల భర్తీకు స్పాట్ అడ్మిషన్‌ల తీసుకోవడం జరుగురుతుందని పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాల ప్రకారం 6వ తరగతిలో 8 సీట్లు, ఇంటర్మీడియట్ ఫస్టియర్ సీఈసీలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, వీటిలో స్పాట్ అడ్మిషన్‌ల ద్వారా నింపడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో వీలైనంత త్వరగా సంప్రదించాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీచేసిన ఎంపీ కావ్య



**చిల్పూర్, జూలై 12 (ప్రభాతవార్త) :** చిల్పూర్ మండలకేంద్రంలోని శేషాద్రి నిలయం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా చిల్పూరు మండలానికి చెందిన 74మంది లబ్ధిదారులకు రూ.74లక్షల 8వేల 584విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందచేశారు. అలాగే 26మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద రూ.7.27లక్షల విలువైన చెక్కులను వారు అందచేశారు. అనంతరం ఎంపీ కావ్య మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ శకుని మేనమామగా కళ్యాణలక్ష్మీ పథకంతో ఆదుకుంటానని 7లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీచేసిందని విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిని ఎక్కడా ఆపడం లేదన్నారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. మండలకేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన ఎంపీ ఫండ్స్ నుంచి నిధులు సమకూరుస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందని, ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లనే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం గత పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. చిల్పూర్ మండలకేంద్రంలో పలు ముఖ్యమైన రోడ్లనిర్మాణంతోపాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయ భవనాలు నిర్మించుకోబోతున్నట్లు తెలిపారు. అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్‌పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆర్‌డీవో వెంకన్న, డీటీ విమల, బుగులు వేంకటేశ్వరస్వామి మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, మామిడాల లింగారెడినడ, పోలెపెల్లి రంజిత్‌రెడ్డి, భూక్య రమేష్‌నాయక్, ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీటీ మధుసూదన్‌చారి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతలను పెంచుతుంది

**-మండల నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి**

**రఘునాథపల్లి, జూలై 12 (ప్రభాతవార్త) :**



ఉద్యోగి తన పదవీకాలంలో ఎంతగానో ఎదురుచూసే పదోన్నతి అనేది తన కర్తవ్యంలో మరింత చురుగ్గానగ పనిచేయడానికి బాధ్యతలను పెంచుతుందని రఘునాథపల్లి మండల నోడల్ ఆఫీసర్ పేర్కొన్నారు. ఖిలాషాపురం కాంప్లెక్స్ పరిధిలోని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఎస్‌జీటీ హోదాలో పనిచేసి ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతుల్లో భాగంగా అశ్వారావుపల్లిలన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొంది బదిలీ అయిన భద్రు సార్ వీడ్కోలు సమావేశానికి ప్రధానోపాధ్యాయుడు శగ కైలాసం అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడు నిరంతర సాధకుడై తన పదునైన పుస్తక పఠనంతో విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పించడానికి ఎప్పుడూ సంసిద్ధులై ఉంటూ తన వృత్తిరీత్యా బదిలీల్లో ఇలాంటి సర్వసాధారణంగా భావిస్తు ముందుకెళ్లాలని వారు కొనియాడారు. కార్యక్రమంలో ఖిలాషాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారతి, రవీందర్, ఉపాధ్యాయునీలు సునీల, అనురాధ, పంచాయతీ కార్యదర్శి కోటి, సీఆర్‌పీ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలి

**-డీఈవో కె.రాము**

**జనగామ టౌన్, జూలై 12 (ప్రభాతవార్త) :**




విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, ఉపాధ్యాయులు ఇందుకోసం పాఠశాలలో సరైన అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని 8,9వ తరగతులు చదువుతున్న పాఠశాల విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, కవిత రచనల పోటీలను జనగామ జిల్లాకేంద్రంలో ఎన్‌జీసీ కోఆర్డినేటర్ గౌసియా బేగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పర్యావరణ పోటీలను పట్టణంలోని ఏకశిల బీఈడీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని, ఉపాధ్యాయులు ఇందుకోసం పాఠశాలలో సరైన అవగాహన కల్పించాలని సూచించారు. బహుమతి పొందిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లను అందించి అభినందించారు. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి పోస్టర్ మేకింగ్‌లో వందమంది విద్యార్థులు పాల్గొనగా కవితా రచనల పోటీలో వందమంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. కాగా, ఈ పోటీలలో పోస్టర్ మేకింగ్‌లో సెయింట్ మేరీ హైస్కూల్‌కు చెందిన బి.కీర్తి ప్రథమ బహుమతి పొందగా, లింగాలఘణపురంలోని టీజీఎంఎస్‌కు చెందిన గణేష్ ద్వితీయ బహుమతి, పెంబర్తిలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన బి.శ్రావణి తృతీయ బహుమతి గెలుపొందారు. అదేవిధంగా కవిత రచనల పోటీలలో బచ్చన్నపేట కేజీబీవీ కి చెందిన ఆర్.అభినేత్రి ప్రథమ బహుమతి పొందగా, జనగామ పట్టణంలోని సెయింట్ మేరీహైస్కూల్‌కు చెందిన టి.తేజశ్విని ద్వితీయ బహుమతి గెలుపొందారు, ఏకశిల హైస్కూల్‌కు చెందిన కె.సిరి తృతీయ బహుమతిని గెలుపొందారు. ఏఎంఓ శ్రీనివాస్, ప్రోగ్రాం ఇన్‌చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మనోజ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు

**చిల్పూర్, జూలై 12 (ప్రభాతవార్త) :**

చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డిని అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోతె ఉపేందర్ పుష్ప కుమారుడు వెంకటేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వీరితోపాటు రంగు హరీష్, సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి మద్యంపై ఉన్న సోయి విద్యపైలేదు

**జనగామ టౌన్, జూలై 12 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపైన ఉన్న సోయి విద్యపై లేదని ఏబీవీపీ శాఖ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి అన్నారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించగా సమావేశంలో జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు విద్యార్థులపై విద్యపై కనీస ధ్యాసలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒక్కసారి కూడా విద్యపట్ల మాట్లాడిన రోజు లేదని, పేద విద్యార్థులు స్కాలర్‌షిప్స్ పై ఆధారపడి చదువుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు వేయక విద్యార్థులు చదువు అయిపోయినప్పటికీ వారి సర్టిఫికెట్స్ తీసుకోలేక, పై చదువులకు వెళ్లలేక మధ్యలో విద్యను ఆపేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపైన ఉన్న సోయి విద్యపై అసలే లేదన్నారు. ఇప్పటికే దాదాపు ఏడువేల కోట్ల స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దేవులపల్లి నితీష్, గణేష్, సాయిరోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పాట లఘుచిత్రం చిత్రీకరణ

**బచ్చన్నపేట, జూలై 12 (ప్రభాతవార్త) :**



జెఎస్‌కె ట్యూన్స్ యూట్యూబ్ ఛానెల్ జనగామ ఆధ్వర్యంలో శుక్రవారం బలి బలి బలి బొబ్బలి బోనాల పాట బచ్చన్నపేట ఎల్లమ్మగుడి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ చేశారు. ఆషాడమాసం బోనాల పండుగ పురస్కరించుకుని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలనే లక్ష్యంతో జెఎస్కె ట్యూన్స్ ఈ పాటను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని చిత్రీకరణ కొనసాగించింది. ఈ పాట ట్యూన్స్ అధినేత కవి, సంగీత దర్శకులు చిలువోజు సాయికిరణ్ రచించి స్వరపరిచి ప్రఖ్యాత గాయనీ అనుషాతో పాడించారు. ఈ పాటకు దర్శకత్వం పన్నీరు విజయం, కొరియోగ్రాఫర్ బీఎస్కే చిన్న, డీఓపీ ప్రవీణ్ బుజ్జి, నటీనటులు బబ్లుజాన్, భూమిక, కిరణ్‌కుమార్, సుజాత, రవళి, ద్యూస్సీ, సాత్విక, వర్ష, ఆలయ పూజారి చంద్రశేఖర్ ఈ పాటలో బోనాలు, శివసత్తులు, ఒగ్గుడోలు విన్యాసం, జుకుల కథ, పోతురాజు వేషాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ సందర్భంగా కవులు కళాకారుల ఐక్యవేదిక జి.కృష్ణ జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహాచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్ పాల్గొని వీడియో చిత్రీకరణ ప్రారంభించారు. అతిత్వరలో ఈ పాట యూట్యూబ్ విడుదల చేస్తామని పాట నిర్వాహకులు సాయికిరణ్ తెలిపారు.

## మూత్రశాల లేక ఇబ్బందులుపడుతున్న బాలికలు

**- ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై బీజేపీ డిమాండ్**



**పాలకుర్తి, జూలై 12 (ప్రభాతవార్త) :**

పాలకుర్తి మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వపాఠశాలల సమస్యలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తక్షణమే పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సుమారు రెండువందలమంది బాలికలు చదువుకుంటున్నారని మూత్రశాలలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.10లక్షలు ఉన్నప్పటికీ వినియోగించుకోకుండా అసమర్థత చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మధ్య తరగతి పేద విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకుని మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, మామిళ్ల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, వేల్పుల దేవరాజ్, ఈర్లరాజు, కరుణాకర్, బీజేవైఎం నాయకులు గోనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను దర్శించుకున్న ఓఎస్డీ

**వెంకటాపూర్, జూలై 12, (ప్రభాతవార్త) :**

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప దేవాలయం ను ములుగు జిల్లా ఓఎస్డీ మహేష్ బాబా సాహెబ్ గీతే శుక్రవారం దర్శించుకున్నారు. రామప్ప దేవాలయంలోని శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ఆయనకు కొబ్బరి కాయ కొట్టారు. దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆలయ పూజారి ఉమా శంకర్ సాదర స్వాగతం పలికి రామలింగేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఓఎస్‌డిని వాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వెంట వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ కుమార్ ఉన్నారు.

# గరిడేపల్లిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





- ఆకస్మిక తనికీలు.... రికార్డుల పరిశీలన చేసిన కలెక్టర్

**గరిడేపల్లి,జూలై 12 ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రభుత్వ కార్యాలయాల్లో అకస్మిక తనికీలు చేశారు. మండలంలోని గడ్డిపల్లి శివారులో ఇటీవల సీజ్ అయిన ఒక రైస్‌మిల్లును ఆయన పరిశీలించారు. అనంతరం మోడల్ కళాశాల, పాఠశాలను ఆయన తనికీ చేశారు. తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలలో, కళాశాలలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. టాయిలెట్స్ సక్రమంగా లేవని తెలపగా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు .ఎస్‌సి వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనికీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో స్టాక్ రిజిస్టర్‌ను అడిగారు, రాపిడ్ టెస్టులపై ఆరా తీశారు. ల్యాబ్ టెక్నిషయన్ లేకపోవటంతో వివరాలు అడిగగా సెలవులో ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఆరోగ్యకేంద్రంలో శానిటేషన్ సరిగ్గా లేదని వెంటనే డిఎంహెచ్‌వోకి ఫోన్ చేసి ఆరోగ్యకేంద్రం పరిస్థితి బాగాలేదని ఒకసారి పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలున్నాయని అని అడుగగా పాఠశాలకు ప్రహరీగోడ లేక ఇబ్బందులు పడుతున్నట్లు మండల విద్యాధికారి చత్రునాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల ఆవరణ, విద్యార్థుల టాయిలెట్స్ విషయాన్ని పరిశీలించారు. రికార్డులు తనికీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి పరిశీలించారు. ప్రజాపాలన ప్రత్యేక కౌంటర్‌ను ఆయన తనికీ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ పనతీరును ఆయన పరిశీలించారు. అర్హులైన వారు సంక్షేమ పథకలు అందకుంటే ఈకౌంటర్‌లో పిర్యాదు చేయాలని, గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులో తప్పులుంటే సరిచేస్తారని తెలిపారు. అక్కడినుంచి తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. అక్కడ కొంతమంది రేషన్‌కార్డులు, రిజిస్ట్రేషన్ విషయాలపై లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. మండలంలో ఆయన సుమారు రెండు గంటల సమయాన్ని కెటాయించడం విశేషం. కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, ఇన్‌చార్జ్ ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, మండల విద్యాధికారి చత్రునాయక్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# డ్రైడే ఫ్రైడేలో భాగంగా మొక్కను నాటిన కలెక్టర్

వార్త కథనానికి స్పందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన,విద్యార్థులతో ముఖాముఖి





**పెన్‌పహాడ్,12జులై,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడిసిన్ స్టోర్ రూంను ,ఓపిని పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రారంభమైనందున తగిన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బంది కూడా అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందించాలని డాక్టర్ స్రవంతికి సూచించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిఎంహెచ్ఓకు ఫోన్ చేసి వివిద సమస్యలపై వివరణ అడిగారు. వార్త జాతీయ పత్రికలో బుధవారం ప్రచురింపబడిన "అడవిని తలపిస్తున్న ఆసుపత్రి " కథనానికి స్పందించిన కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేరుకుపోయిన చెత్తను పిచ్చి మొక్కలను జెసిబి ద్వారా వెంటనే తొలగించి గోడల వెంబడి, ఖాళీ ప్రదేశాలలో పండ్లు,పూల మొక్కలతోపాటు టేకు మొక్కలను ,వివిద రకాల మొక్కలను నాటాలని పంచాయతీ కార్యదర్శి శివ నాయక్‌కు సూచించారు. డ్రైడే ఫ్రైడేలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో శుభ్రపరిచిన ప్రదేశంలో డాక్టర్,ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాద్యాయుల హాజరు రికార్డులను పరిశీలించారు. సెలవుల్లో ఉన్న తెలుగు టీచర్ విజయకుమారి ఎందుకు సెలవుల్లో ఉందని స్థానిక ఎంఈవో,హెడ్మాస్టర్‌ను నకిరేకంటి రవిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగాలేని కారణంగా సెలవుల్లో ఉన్నారని తెలపగా, తను జాయిన్ అయిన వెంటనే డిఈవోను సంప్రదించాలని సూచించారు. అదేవిదంగా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ఎవరెవరు ఏయే గ్రామాలనుండి ఎంతదూరం నుండి పాఠశాలకు వస్తున్న విషయాలను తెలుసుకున్నారు. అంత కష్టపడి పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఎదగాలంటే ఉన్నతంగా చదివి పదికి పది మార్కులు సాధించాలని సూచించారు. తదుపరి మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూని అడిగి తెలుసుకున్నారు. వాటర్ సమస్య ఉన్నదని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిదంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందిని పరిచయం చేసుకుని రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందించాలని ,భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి ఎంపిడివోజె. వెంకటేశ్వర్‌రావు, ఎంఈవో నకిరేకంటి రవి, డిప్యూటి తహసీల్దార్ లాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి శివ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, పంచాయతీ సిబ్బంది శ్రవణ్, మట్టయ్య, ఆరోగ్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే

**భువనగిరి ప్రభాతవార్త:** వన మహోత్సవ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని, శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్య శాఖలతో మొక్కలు నాటే కార్యక్రమాలను సమీక్షించారు. జిల్లాకు నిర్దేశించిన 17 లక్షల 44 వేల మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్య భాండాగారం కూరెళ్ళ విఠలాచార్య

### స్వంత ఇంటినే గ్రంధాలయంగా మార్చిన డాక్టర్ కూరెళ్ళ
### రాష్ట్రపతి ముర్ము నుండి పద్మశ్రీని అందకున్న ఆచార్య
### ప్రముఖుల నుండి ప్రశంసలందుకున్న సాహితీవేత్త





**రామన్నపేట, ప్రభాతవార్త** ఆంగ్లభాషపై మోజుతో నేటి యువత మాతృభాషైన తెలుగును మరిచిపోతున్న తరుణంలో వారిలో చైతన్యం కలిగించడానికి మండలంలోని వెల్లంకి గ్రామానికి అక్షర యోధుడు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య నిరంతరం శ్రమిస్తునే ఉన్నారు. కూరెళ్ళ విఠలాచార్య భువనగిరి మండలంలోని వడాయిగూడెంలో 1960లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమాన్ని ఉవ్వెత్తున ప్రారంభించారు. అప్పటి నుండే తెలుగుభాష ప్రాముఖ్యతను తెలిపేందుకు అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారు. తెలుగు భాష విస్తృత ప్రచారానికి జిల్లా వ్యాప్తంగా "భారతులు" అనే పేరిట 20 సంస్థలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతల్లో ప్రజలకు విజ్ఞానాన్ని అందించడానికి నేడు దాతలు దినపత్రికలు, ఇతర పుస్తకాలు అందుబాటులో ఉంచుతూ ప్రపంచ సమాచారాన్ని పల్లెలకు చేరవేస్తున్నారు. ఇలాంటి సాహిత్య సేవలను గుర్తించిన ప్రభుత్వం ఇటీవల కూరెళ్ళకు పద్మశ్రీ పురస్కారాన్ని అందించి ఆయనకు సముచిత స్థానాన్ని కల్పించింది. కాగా ఏడు పదుల వయస్సులో తనకు విశ్రాంతిని ఇస్తున్న తన సొంత ఇంటిని 2014, ఫిబ్రవరి13న ఏకంగా గ్రంధాలయంగా మార్చివేసి నేటి తరానికి ఎంతో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి డాక్టర్ కూరెళ్ళ. ఇటీవల ఫిబ్రవరి నెలలో గవర్నర్ తమిళిసై ఆయన ఆధునీకరించి ఏర్పాటు చేసిన గ్రంధాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ గ్రంధాలయంలో పురాణాలు, ఇతిహాసాలు, పరిశోధన గ్రంధాలు, గద్య, పద్య రచనలకు సంబందించిన పుస్తకాలు, బాలసాహిత్యం, అద్యాత్మిక పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు, వంద సంవత్సరాల క్రితం నాటి ప్రముఖ దినపత్రికల్లో రాసిన రచనల వంటి అనేక విభాగాలకు స ంబందించిన సుమారు 55వేల పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. పలు విశ్వవిద్యాలయాలకు చెందిన పలువురు పి.హెచ్.డీ విద్యార్థులు అ గ్రంధాలయానికి రావడం పరిపాటిగా మారింది. దీని నిర్వహణకు ఆచార్య కూరెళ్ళ ఫౌండేషన్ ఏర్పాటు చేసి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య దాతల సహకారంతో పాటు తన సొంత నిధులను వెచ్చించి గ్రంధాలయాన్ని నిర్వహిస్తుండటం అందరికీ స్పూర్తిదాయకం. కూరెళ్ళకు అభినవ పోతన, మధురకవి, సుధీతిలక, సాహిత్యబ్రహ్మ, ఆచార్య, తెలంగాణ వేమన, నల్లగొండ కాళోజీలాంటి బిరుదులెన్నో లభించాయి. ఆయన రాసిన రచనలు తెలుగు నవలల్లో స్వాతంత్ర్య చిత్రణం (పి.హెచ్.డి సిద్ధాంత గ్రంధం), తెలుగులో గొలుసుకట్టు నవలలు (ఎం.ఫిల్ సిద్ధాంత గ్రంధం), స్వాతంత్ర్యోద్యమం-ఆంధ్రప్రదేశ్‌లో దాని స్వరూపం, విఠలేశ్వర శతకం (సామాజిక స్పృహ నిండిన సచిత్ర పద్యకృతి) లాంటి 22రచనలు ఎంతో ప్రాముఖ్యతను పొందాయి. ఆయన నిర్వహించిన పత్రికలు బాపూ భారతి, మన తెలుగుతల్లి, వలి వెలుగు, మన పురోగమనం, చిరంజీవి, ప్రియంవధ, ముచికుంద, లేఖిని పత్రికలు. ఇదే క్రమంలో కూరెళ్ళకు ఎన్నో సన్మానాలు, పురస్కారాలు దక్కాయి. వాటిలో వాస్తుశిల్పి బి.ఎన్.రెడ్డి పురస్కారం, ప్రజాకవి సుద్దాల హనుమంతు పురస్కారం, నల్లగొండ జిల్లా ఉత్తమ ప్రధానాచార్య పురస్కారం ఇలాంటి విశిష్ట పురస్కారాలు అనేకం వరించాయి. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్‌లో కూరెళ్ళ గురించి చేసిన ప్రకటన, భారత అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి రమణ చేతుల మీదుగా విశిష్ట సత్కారం పొందడం ఆయన చేపట్టిన సేవలకు నిదర్శనం కూరెళ్ళ చేపట్టిన సేవా కార్యక్రమాలు; కూరెళ్ళ కొంతమంది విద్యార్థులకు తన ఇంటిలోనే ఆశ్రయం ఇచ్చి దాల సహకారంతో ఉన్నత చదువులకు ఆర్ధిక వనరులను ఏర్పాటు చేయడం, వారి స్వగ్రామమైన వెల్లంకిలో ఆరు ఎకరాల భూమని కొనుగోలు చేసి ఇండ్లు లేనివారికి ఇండ్ల వసతి కల్పించడానికి ప్రభుత్వానికి అప్పగించడం, 1954లో అస్పృశ్యత నివారణోద్యమంలో భాగంగా నీర్నెంల గ్రామంలో సహపంక్తి బోజనాలను ఏర్పాటు చేసి సామాజిక సమైక్యతకు విశేష కృషి చేయడంలాంటి అనేక సేవా కార్యక్రమాలను ఆయన చేపట్టారు. రాష్ట్రపతి ముర్ముచే పద్మశ్రీ పురస్కారం; ఇలాంటి సాహిత్య సేవలే కాకుండా సామాజిక సేవలు ప్రజలకందించడాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల జనవరి నెలలో ప్రకటించిన పద్మ పురస్కారాలలో కూరెళ్ళ పేరు ఉండటం ఈ ప్రాంత ప్రజల నుండి అవధులులేని ఆనందాలు వ్యక్తమయ్యాయి. 2024 మే, 9న రాష్ట్రపతి ముర్ముచే సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.